# ప్రజాపక్షం
## జిల్లా అనుబంధం

కరీంనగర్ సిరిసిల్ల పెద్దపల్లి జగిత్యాల నిర్మల్
ఆదిలాబాద్ మంచిర్యాల నిజామాబాద్ కామారెడ్డి

మంగళవారం | 25 మార్చి , 2025 | పేజీలు :08




కలెక్టరేట్‌లో చలివేంద్రం ప్రారంభం 2

# టిబి నియంత్రణలో అందరూ పాలుపంచుకోవాలి

### జిల్లాలో పటిష్టంగా కార్యాచరణ అమలు
### కలెక్టర్ సందీప్ కుమార్ ఝా



**ప్రజాపక్షం/రాజన్న సిరిసిల్ల ప్రతినిధి :** జిల్లాలో క్షయ(టిబి) నియంత్రణలో అందరూ పాలుపంచుకోవాలని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా పిలుపునిచ్చారు. ప్రపంచ టిబి దినోత్సవం సందర్భంగా రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి ఆవరణలో సోమవారం నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కలెక్టర్ హాజరై ప్రారంభించారు. ముందుగా టిబి నియంత్రణ ప్రతిజ్ఞను ఉద్యోగులందరితో చేయించారు. ఉత్తమ సేవలు అందించిన ఉద్యోగులకు, నర్సింగ్ కళాశాలలో నిర్వహించిన వ్యాస రచన పోటీల్లో విజేతలకు కలెక్టర్ ప్రశంస పత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ర్యాలీని జెండా ఊపి ప్రారంభించారు. అనంతరం కలెక్టర్ సందీప్ కుమార్ ఝా మాట్లాడారు. అనంతరం కలెక్టర్ సందీప్ కుమార్ ఝా మాట్లాడారు. టిబిపై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని స్పష్టం చేశారు. టిబి రహిత జిల్లాగా తీర్చిదిద్దేందుకు వైద్యులు, సిబ్బంది కృషి చేయాలని సూచించారు. వైద్యులు, సిబ్బంది సిరిసిల్ల, వేములవాడ మున్సిపాలీటిలు, జిల్లాలోని అన్ని గ్రామాల్లో ఇంటింటికి వెళ్లి టిబి లక్షణాలు ఉన్నవారిని గుర్తించాలని, వారిని సమీపంలోని ఆసుపత్రులకు తరలించి వ్యాధి నిర్ధారణ పరీక్షలు చేయించాలని పేర్కొన్నారు. టిబి పేషంట్లపై ప్రత్యేక శ్రద్ధ పెట్టి వైద్యం, మందులు ఇప్పించాలని కలెక్టర్ ఆదేశించారు. టిబి రహిత గ్రామాలుగా శివంగళపల్లె, అనంతపల్లి, రామన్నపేట, కంచర్లను కేంద్ర ప్రభుత్వం ప్రకటించిందని కలెక్టర్ వెల్లడించారు. ఇందుకు కృషి చేసిన వైద్యులు, సిబ్బందిని అభినందించారు. మిగితా వైద్యులు సిబ్బంది వీరిని ఆదర్శంగా తీసుకుని ముందుకు వెళ్లాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో డిఎంఅండ్‌హెచ్‌వో రజిత, జిజిహెచ్ సూపరింటెండెంట్ లక్ష్మి నారాయణ, వైద్యులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పది పరీక్ష కేంద్రాన్ని తనిఖీ చేసిన కలెక్టర్



**ప్రజాపక్షం/జగిత్యాల ప్రతినిధి :** పదవ తరగతి పబ్లిక్ పరీక్ష కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ బి.సత్య ప్రసాద్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. సోమవారం జగిత్యాల పట్టణంలోని సూర్య గ్లోబల్ ప్రైవేట్ హైస్కూల్లో జరుగుతున్న పదవ తరగతి పబ్లిక్ పరీక్ష కేంద్రాన్ని పరిశీలించారు. పరీక్ష కేంద్రాల్లోని ఆయా రూములను సందర్శించి సిబ్బందికి పలు సూచనలు చేశారు. పదవ తరగతి పబ్లిక్ పరీక్షలు ప్రశాంతత వాతావరణంలో జరుగుతున్నాయని, పరీక్షల నిర్వహణ సజావుగా నిర్వహించాలని అధికారులకు సూచించారు. కలెక్టర్ వెంట జిల్లా విద్యా శాఖ అధికారి రాము, ఎమ్మార్వో రామ్మోహన్ తదితర సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## లైసెన్స్ లేకుండా నడుపుతున్న
# పెట్రోల్ బంక్ సీజ్



వివరాలు 2లో...



# జగిత్యాలలో ఆశాల ముందస్తు అరెస్ట్

### ఆందోళనకు వెళ్లకుండా ఆశాలను అడ్డుకున్న పోలీసులు

**ప్రజాపక్షం/జగిత్యాల ప్రతినిధి :** తమ డిమాండ్ల పరిష్కారం కోసం తెలంగాణలోని ఆశ వర్కర్లు ఆరోగ్య కమిషన్ కార్యాలయం ముట్టడికి పిలుపునివ్వగా జగిత్యాల జిల్లాలోని ఆశాలు, సీఐటీయు జిల్లా కో కన్వీనర్ ఇందూరి సులోచన ను జగిత్యాల టౌన్ పోలీసులు ఆదివారం అర్ధరాత్రి ముందస్తు అరెస్ట్ చేసి సోమవారం మధ్యాహ్నం వదిలిపెట్టారు. హైదరాబాద్‌లోని ఆరోగ్య శాఖ కమిషనర్ కార్యాలయంలో నిరసన చేయడానికి వెళ్లకుండా ఆశా వర్కర్లను పోలీసులు ఎక్కడికక్కడ అడ్డుకున్నారని ఈ పద్ధతి సరికాదని సిఐటియు– మిగతా 2లో..

# కలెక్టరేట్‌లో చలివేంద్రం ప్రారంభం

**ప్రజాపక్షం/కరీంనగర్ ప్రతినిధి :** కరీంనగర్ రెవెన్యూ క్లబ్ ఆద్వర్యంలో కలెక్టరేట్ మెయిన్ గేట్ వద్ద చలివేంద్రం ఏర్పాటు చేశారు. ఈ చలివేంద్రాన్ని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వివిధ పనుల కోసం, ప్రజావాణిలో దరఖాస్తు సమర్పించేందుకు కలెక్టరేట్‌కు వచ్చే ప్రజల దాహార్తిని తీర్చేందుకు చలివేంద్రం ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్, డిఆర్‌వో వెంకటేశ్వర్లు, ఆర్డీవో మహేశ్వర్, ఉద్యోగుల సంఘం నాయకులు దారం శ్రీనివాస్ రెడ్డి, కాళీచరణ్ తదితరులున్నారు.

# ఆంగ్ల పరీక్షకు 99.9% మంది విద్యార్థులు హాజరు

## జిల్లా విద్యాశాఖ అధికారి డి.మాధవి

**ప్రజాపక్షం/పెద్దపల్లి రూరల్ :** జిల్లాలో నేడు జరిగిన ఆంగ్ల పరీక్షకు 99.9% మంది విద్యార్థులు హాజరయ్యారని జిల్లా విద్యాశాఖ అధికారి డి.మాధవి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు.ఆంగ్ల పరీక్షలు ప్రశాంతంగా జరిగాయని, ఎక్కడ ఎలాంటి మాల్ ప్రాక్టీస్ కేసులు బుక్ కాలేదని అన్నారు. 3 ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలు 18 సెంటర్లను, జిల్లా లెవెల్ అబ్జర్వర్ 5 పరీక్ష కేంద్రాలు, అసిస్టెంట్ కమిషనర్ పరీక్షల విభాగం 2 సెంటర్లను, జిల్లా విద్యాశాఖ అధికారి 4 పరీక్షా కేంద్రాలను సందర్శించారని తెలిపారు. ఆంగ్ల పరీక్షకు 7384 మంది విద్యార్థులు హాజరు కావల్సి ఉండగా 7377 మంది విద్యార్థులు హాజరయ్యారని, మొత్తం 99.9% హాజరు శాతం ఉందని, పరీక్షలు సజావుగా జరిగాయని ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగలేదని జిల్లా విద్యాశాఖ అధికారి ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# జగిత్యాలలో ఆశాల ముందస్తు అరెస్ట్

(మొదటిపేజీ తరువాయి)

జగిత్యాల జిల్లా కో కన్వీనర్ ఇందూరి సులోచన, ఆశా కార్యకర్తలు వసంత, సంధ్య, మంజుల, జలజ, లక్ష్మి , మమత, విజయ, స్వరూపలు ప్రభుత్వ తీరుపై మండిపడ్డారు. ఈ సందర్భంగా సులోచన, ఆశ కార్యకర్తలు మాట్లాడుతూప్రస్తుతం ఆశా వర్కర్లకు తెలంగాణ ప్రభుత్వం తక్కువ వేతనాన్ని ఇస్తుందని, దీంతో తమకు వేతనాన్ని కనీసం రూ.18 వేలకు పెంచాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. అలాగే, కోవిడ్ సమయంలో ప్రాణాలకు తెగించి విధులు నిర్వహించినందుకు ఆర్థిక భరోసా కింద రూ.50 లక్షల బీమా సదుపాయం కల్పించాలని కోరుతున్నామని తెలిపారు. ఉద్యోగ భద్రతతో పాటు ప్రభుత్వ ఉద్యోగుల తరహాలో ఈఎస్ఐ, పీఎఫ్, రిటైర్మెంట్ బెనిఫిట్స్, పెన్షన్ వంటి సౌకర్యాలు కల్పించాలంటూ ఆరోగ్య శాఖ కార్యాలయం వద్ద ఆందోళన కార్యక్రమం చేపడితే ప్రభుత్వం అడ్డుకోవడం సమంజసం కాదని సులోచన పేర్కొన్నారు.

# సమస్యలకు సత్వర పరిష్కారం చూపాలి

## ప్రజావాణిలో కలెక్టర్ సందీప్ కుమార్ ఝా

## 137 దరఖాస్తులు స్వీకరణ



**ప్రజాపక్షం/రాజన్న సిరిసిల్ల ప్రతినిధి :** ప్రజావాణిలో వచ్చే సమస్యలకు సత్వర పరిష్కారం చూపాలని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆదేశించారు. జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలోని ఆడిటోరియంలో సోమవారం ప్రజావాణి నిర్వహించి, ప్రజల నుండి కలెక్టర్ అదనపు కలెక్టర్ ఖీమ్యానాయక్‌తో కలిసి దరఖాస్తులు స్వీకరించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడారు. ప్రజావాణిలో వచ్చే ప్రతి దరఖాస్తును నిర్ణీత సమయానికి పరిష్కరించాలని సూచించారు. మొత్తం 137 దరఖాస్తులు వచ్చాయి. రెవెన్యూ శాఖకు 46, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్‌కు 5, ఉపాధి కల్పన శాఖకు 6, సిరిసిల్ల మున్సిపల్‌కు 11, మున్సిపల్ కమిషనర్ వేములవాడ, ఎస్పీ ఆఫీస్‌కు నాలుగు చొప్పున, విద్యాశాఖ 5, ఎంపిడివో గంభీరావుపేటకు 7, ఎంపిడివో కోనరావుపేటకు 5, ఎంపిడివో ఎల్లారెడ్డిపేటకు 1, ఎంపిడివో తంగళ్లపల్లికి 2, ఎంపిడివో ముస్తాబాద్‌కు 3, ఎంపిడివో వేములవాడ రూరల్‌కు 1, జిల్లా వైద్యాధికారికి 1, ఎస్సీ కార్పోరేషన్‌కు 2, నీటిపారుదల శాఖకు 1, జిల్లా సంక్షేమ అధికారి కార్యాలయం 7, లీడ్ బ్యాంక్ మేనేజర్‌కు 4, జిల్లా పౌర సరఫరాల అధికారి 2, హ్యాండ్లూమ్స్ అండ్ టెక్స్‌టైల్స్‌కు 8, వ్యవసాయ అధికారికి 2, డిబిసిడివోకు 1, సెస్‌కు 2, డిఆర్‌డివోకు 2, సర్వే, ఎక్సైజ్ శాఖ, కో ఆపరేటివ్ శాఖ, ఈవో వేములవాడ ఆలయం, ఈడిఎం కు ఒకటి చొప్పున దరఖాస్తులు వచ్చాయి. ఇక్కడ అదనపు కలెక్టర్ ఖీమ్యానాయక్ డిఆర్‌డివో శేషాద్రి, ఆయా శాఖల ఉన్నతాధికారులు తదితరులు పాల్గొన్నారు.

# గోశాలకు విరాళం అందించిన గాయత్రి విద్యానికేతన్ విద్యార్థులు



**ప్రజాపక్షం/పెద్దపల్లి టౌన్ :** సోమవారం రోజున పెద్దపల్లి పట్టణంలోని గాయత్రి విద్యా నికేతన్ కి చెందిన విద్యార్థినీ విద్యార్థులు బొమ్మకల్ (కరీంనగర్)లోని కామధేను గో విజ్ఞాన కేంద్రం (గోశాల)ను సందర్శించారు. ఈ సందర్భంగా గాయత్రి విద్యా సంస్థల చైర్మన్ అల్లెంకి శ్రీనివాస్, కరస్పాండెంట్ రజనీ శ్రీనివాస్‌లు విద్యార్థులతో కలిసి గోశాల నిర్వాహకులు పుల్లూరి రామారావును కలిసి గోశాల నిర్వహణ వివరాలు తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ క్షేత్ర పర్యటనలో భాగంగా పిల్లలలో సేవా గుణాన్ని పెంపొందించాలనే ఆలోచనతో బొమ్మకల్ లోని గోశాలని సందర్శించడం జరిగిందనీ, మన పూర్వీకులు గోవును పవిత్రంగా భావించి సంరక్షించారు. ఈ దిశగా సమాజంలోని ప్రతి ఒక్కరూ ముందుకు రావాలి అన్నారు. గోవుల సంరక్షణలో భాగంగా మా పాఠశాల విద్యార్థినీ విద్యార్థులు సేకరించిన 25,016 గోశాల నిర్వాహకులు పుల్లూరి రామారావు కు అందించి, ఈ విరాళాన్ని గో సంరక్షణ, పోషణ, ఆహార సరఫరా కోసం వినియోగించాలని కోరారు. ఈ సందర్భంగా గోశాల నిర్వాహకులు గాయత్రి విద్యా సంస్థల యాజమాన్యాన్ని ప్రశంసిస్తూ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పి ఇ టి స్రవంతి, విద్యార్థినీ విద్యార్థులు, గోశాల సిబ్బంది పాల్గొన్నారు.

# యువత చదువుతో పాటు క్రీడల్లో రాణించాలి

## క్రికెట్ ఫైనల్‌లో గెలుపొందిన టీంకు 20 వేల నగదు అందజేసిన మెగా 369 డెవలపర్స్



**ప్రజాపక్షం/ వేములవాడ:** వేములవాడ యువత చదువుతోపాటు క్రీడల్లో రాణించాలని ఎలాంటి దురాలవాట్లకు పోకుండా క్రీడలపట్ల ఆసక్తి చూపాలి. వేములవాడ మున్సిపల్ పరిధిలోని 3వ వార్డు అయ్యోరుపల్లి గ్రామంలో ఉమ్మడి కరీంనగర్ జిల్లా విలేజ్ టు విలేజ్ ప్రీమియర్ లీగ్ ఫేస్ 1 క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించారు. ఈ టోర్నమెంట్లో 40 గ్రామాలు 58 టీములు పాల్గొని హోరాహోరీగా జరిగిన ఈ టోర్నమెంట్లో ఫైనల్ కు వేములవాడ రూరల్ మండలం ఎదురుగట్ల (ఎసిసి)టీం, అయ్యోరుపల్లి టీములు చేరుకున్నాయి. ఆదివారం నిర్వహించిన ఫైనల్ లో ఎదురుగట్ల క్రికెట్ క్లబ్ టీం, అయ్యోరిపల్లి టీములు తలపడగా 4 వికెట్ల తేడాతో 56 రన్స్ చేసి విజయం సాధించిన ఎదురుగట్ల క్రికెట్ క్లబ్ టీం, రెండవ స్థానంలో అయ్యోరిపల్లి టీం నిలిచింది. మొదటి స్థానంలో నిలిచిన ఎదురుగట్ల టీంకు మొదటి బహుమతిగా 20వేల రూపాయల నగదును మెగా 369 డెవలపర్స్ ప్రొప్రైటర్ నేదురి రాజు టీం సభ్యులు అందజేశారు. రెండవ బహుమతి అయ్యోరుపల్లి టీంకు తాజా మాజీ కౌన్సిలర్ నిమ్మచెట్టి విజయ్ 10 వేల రూపాయల నగదు అందజేశారు. మొదటి, రెండవ స్థానంతో పాటు మాన్ ఆఫ్ ది సిరీస్ ట్రోఫీలను ఉల్లెందుల మల్లేశం, రాజు, మల్లేశం,వంగల కర్ణతో పాటు గ్రామ మాజీ సర్పంచ్ వడిజె మల్లయ్య తో కలిసి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువకులు చదువుతోపాటు క్రీడల్లో రాణించాలని గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో టోర్నమెంట్ నిర్వాహకులు తిరుపతి, అనిల్, అశోక్, శేఖర్, నగేష్, రజనీకాంత్, మారుతి తోపాటు వడిజె నాగరాజ్, తిరుపతి,వి,మల్శి, ఎల్. రాజు, రవి, మల్లయ్య, రఘుపతి, మహేష్, శంకరయ్య, శ్రీనివాస్, బిమరావు, రాకేష్, శేఖర్, రమేష్, పర్శరామ్, ఏం .రాజు, బన్నీ, దివాకర్, రవికాంత్, వంశీ, అరుణ్ తదితరులు ఉన్నారు.

# ‘ఆశా’ల ముందస్తు అరెస్ట్



**ప్రజాపక్షం/చందుర్తి :** ఆశా కార్యకర్తల ముందస్తు అరెస్టులు అప్రజాస్వామికమని చందుర్తి మండల ఆశా కార్యకర్తలు అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం మాట ఇచ్చిన విధంగా ఆశా కార్యకర్తల సమస్యలను తీర్చచాలని ఆశా కార్యకర్తల రాష్ట్ర యూనియన్ సిఐటియు పిలుపు మేరకు సోమవారం ఛలో హైదరాబాద్ కార్యక్రమాన్ని చేపట్టిన తమని అక్రమంగా అరెస్ట్ చేశారని ఆవేదన చెందారు.క్షేత్ర స్థాయిలో ప్రతినిత్యం సేవలు అందిస్తున్న తమని ప్రభుత్వం గుర్తించి , పోలీసులతో నిర్బందించడం మానుకొని తమ న్యాయమైన కోరికలు తీర్చచాలని డిమాండ్ చేశారు. గాయత్రి, మమత, లత, అరుణ, రేణుక, ఎస్తర, కవిత ,మంజుల, స్వప్న, సరోజన, మంజుల, భాగ్యలక్ష్మి ,మాధవి, జయశీల అరెస్ట్ అయిన వారిలో ఉన్నారు.

# లైసెన్స్ లేకుండా నడుపుతున్న పెట్రోల్ బంక్ సీజ్

## జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి రాజేందర్

**ప్రజాపక్షం/పెద్దపల్లి ప్రతినిధి :** లైసెన్స్ లేకుండా నడుపుతున్న పెట్రోల్ బంక్‌ను సీజ్ చేస్తున్నట్టు జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి రాజేందర్ తెలిపారు. సోమవారం జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి రాజేందర్ కాల్వశ్రీరాంపూర్ మండల కేంద్రంలోని భార్గవి సర్వీస్ స్టేషన్ ను ఆకస్మిక తనిఖీ నిర్వహించి లైసెన్సు లేని కారణంగా సీజ్ చేయడం జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ తనిఖీలలో భార్గవి సర్వీస్ స్టేషన్ (యజమాని వి.రమేష్) ఫారం బీ లైసెన్స్ లేకుండానే వ్యాపారం చేస్తున్నట్లు గమనించి సీజ్ చేశామని అన్నారు. పెట్రోల్ బంక్‌లో 20లక్షల 37వేల 248 రూపాయల విలువ గల ఉన్న 9992 లీటర్ల పెట్రోల్, 10,022 లీటర్ల డీజిల్‌లను కూడా సీజ్ చేస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ తనిఖీలలో డిప్యూటీ తహసిల్దారులు సంతోష్ సింగ్ ఠాగూర్, రవీందర్, సంబంధిత అధికారులు, తదితరులు జిల్లా పౌర సరఫరాల అధికారి వెంట ఉన్నారు.

# రైతులను అరిగోస పెడుతున్న సిఎం రేవంత్ రెడ్డి



## మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్

**ప్రజాపక్షం/పెద్దపల్లి ప్రతినిధి :** పంట పొలాలను నీల్ల అందించాక రైతులను అరిగొస సిఎం రేవంత్ రెడ్డి అరిగోస పెడుతున్నారని మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ అన్నారు. సోమవారం గోదావరిఖని టిబిజికెఎస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో వారు మాట్లాడుతూ రాష్ట్రంలో నీరు లేక పంటలు ఎండిపోయి ప్రజలు తల్లడిల్లుతున్నారని, ఎంతోమంది రైతులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారని ఇవన్నీ కాంగ్రెస్ ప్రభుత్వానికి పట్టవా ప్రశ్నించారు. ఇప్పటికే కాంగ్రెస్ పార్టీ హయాంలో ఎక్కడ చూసినా రైతులు అరిగోసపడుతున్నారని అన్నారు. కేసీఆర్ పాలనలో తెలంగాణ రాష్ట్రం జలసిరిలను సంతరించుకుందన్నారు. ఈ విలేఖరుల సమావేశం లో నాయకులు కౌశిక హరి రాకం వేణు, బోడ్డు రవీందర్ ,గాధం విజయ ,కల్వచర్ల కృష్ణ వేణి ,కవిత, సరోజిని, ఆడప శ్రీనివాస్, బోబ్బలి సతీశ్ కుమార్ ,సట్టు శ్రీనివాస్ ,బుర్ర వెంకన్న ,కొడి రామకృష్ణ, రామరాజు, అవునూరి వెంకటేష్, గుర్రం పద్మ ,వెంకటస్వామి, ఓదేలు రాజేష్ నాయక్ ,తదితరులు పాల్గొన్నారు.

# నేడు పెద్దపెల్లి జిల్లాకు సిపిఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ




**ప్రజాపక్షం/పెద్దపల్లి రూరల్ :** నేడు (మంగళవారం) పెద్దపెల్లి జిల్లాకు సిపిఐఎం రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ వస్తున్నారని జిల్లాకార్యదర్శివర్గ సభ్యులు ఎర్రవెల్లి ముత్యం రావు జిల్లా పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నిరంతరం ప్రజాసమస్యలపై పోరాడుతున్న సిపిఎం పార్టీనని పార్టీ రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ పెద్దపల్లి కమాన్ నుండి అంబెద్కర్ విగ్రహం వరకు బైక్ ర్యాలీ ఉంటుందనీ, నాయకులు ప్రజలు ర్యాలీలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.అనంతరం రాష్ట్ర కార్యదర్శి అంబెద్కర్ విగ్రహానికి పూలమాల వేసి గోదావరిఖనిలో జరిగే ధర్నా కార్యక్రమానికి హాజరవుతారని, గుడిసె వాసులకు పట్టాలు ఇవ్వాలని మరియు అర్హులైన వారందరికీ ఇంటి నిర్మాణానికి భూమితో పాటు ఐదు లక్షల రూపాయలు వెంటనే చెల్లించాలని జరిగే కార్యక్రమంలో పాల్గొనడం జరుగుతుందనీ ఈ కార్యక్రమానికి పెద్దపల్లి జిల్లా ప్రజలు హాజరై జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు కల్లెపల్లి అశోక్, సిపెల్లి రవీందర్, మొదుంపల్లి శ్రావణ్, కుమ్మరి నవీన్, తదితరులు పాల్గొన్నారు.

## ఎంఎల్‌సిని కలిసిన నూతన కార్యవర్గం

**ప్రజాపక్షం/జగిత్యాలటౌన్ :** జగిత్యాల జిల్లా రాయికల్ మండలం ఆర్ఎంపీ పీఎంపీ ఫోరమ్ అధ్యక్షులుగా చెలిమేల మల్లేశం, గౌరవ అధ్యక్షులుగా కె శ్రీనివాస్ , కార్యదర్శి రొట్టె శ్రీధర్, కోశాధికారి సమీర్ నూతన కార్యవర్గ సభ్యులు పట్టభద్రుల ఎంఎల్‌సి జీవన్‌రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. అనంతరం ఎంఎల్‌సి జీవన్‌రెడ్డి నూతన కార్యవర్గ సభ్యులను సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.

## బ్యాంక్ ఉద్యోగాలపై అవగాహన సదస్సు



**ప్రజాపక్షం/జగిత్యాలటౌన్:** జగిత్యాల జిల్లా స్థానిక ఎస్‌ఎస్వీ డిగ్రీ కళాశాలలో సోమవారం ప్రత్యేకంగా బ్యాంకింగ్ రంగంలో ఉన్న ఉద్యోగ అవకాశాలపై ప్రత్యేకంగా శ్రీ గురు రాఘవేంద్ర బ్యాంక్ కోచింగ్ సెంటర్ నంద్యాల వారిచే అవగాహన సదస్సు నిర్వహించారు. రాఘవేంద్ర కోచింగ్ సెంటర్ నంద్యాల చైర్మన్ డాక్టర్ పి.దత్తగిరి రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని ఐబీపిఎస్, ఎస్‌స్సి, సిజిఎల్ సిహెచ్‌ఎస్ఎల్, ఎమ్టిస్, రైల్వేస్, స్టేట్ గవర్నమెంట్ నోటిఫికేషన్ ఎప్పుడెప్పుడు విడుదల అవుతాయని అందులో సిలబస్ తో పాటుగా మోడల్ పేపర్‌ను వివరించి ఎస్‌ఎస్వి డిగ్రీ కళాశాల కోచింగ్ సెంటర్ వారి సౌజన్యంతో విద్యార్థులందరికి బ్యాంక్ కోచింగ్ కు సంబంధించిన మెటీరియల్ అందించడం జరిగింది. ఎస్‌ఎస్వి డిగ్రీ వారు అందిస్తున్న ఆన్‌లైన్ క్లాస్‌లను కూడా వినియోగించుకొని బ్యాంకింగ్ ఉద్యోగాన్ని సాధించాలని చైర్మన్ డాక్టర్ దత్తగిరిరెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల చైర్మన్ యాద రామకృష్ణ, అకాడమిక్ డైరెక్టర్ శ్రీపాద నరేష్, ప్రిన్సిపాల్ గోపు మునీంధర్‌రెడ్డి, కస్తూరి మల్లిఖార్జున్, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## జాగ్రత్తలు పాటిస్తే క్షయ పూర్తిగా నయం



**ప్రజాపక్షం/చొప్పదండి :** క్షయవ్యాధి పట్ల జాగ్రత్తలు పాటిస్తే పూర్తిగా నయం చేయవచ్చని చొప్పదండి పిహెచ్‌సి వైధ్యాధికారి శ్రీకీర్తన తెలిపారు. సోమవారం ప్రపంచ క్షయ వ్యాధి నివారణ దినోత్సవాన్ని పురస్కరించుకుని ఆమె మాట్లాడారు. క్షయ వ్యాధి పట్ల ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండడం ద్వారా వ్యాధిని పూర్తిగా నిర్మూలించవచ్చన్నారు. అనంతరం పట్టణంలోని పురవీధుల గుండా ప్లకార్డులతో ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో సిహెచ్‌వో వెంకటస్వామి, డెంటల్ డా.రమణారావు, సూపర్‌వైజర్లు శ్రీదేవి, జాకీర్ హుస్సేన్, టివి సూపర్‌వైజర్ రఘునందన్, సిబ్బంది పాల్గొన్నారు.

# ఇబిసిలకు రాజీవ్ యువ వికాస్‌లో అర్హత

### అవకాశం కల్పించిన ఎమ్మెల్సీకి ఈబీసీ నేతల కృతజ్ఞతలు



**ప్రజాపక్షం/జగిత్యాల ప్రతినిధి :** నిరుద్యోగ యువతకు ఉపాధి కోసం రుణాలు అందించే రాజీవ్ యువ వికాస్ పథకంలో ఆర్థికంగా వెనుకబడిన (ఈబీసీ) వర్గాలకు రాష్ట్ర ప్రభుత్వం దరఖాస్తు చేసుకోవడానికి అవకాశం కల్పించిందని ఆర్య వైశ్య మహాసభ హక్కుల పోరాట కమిటీ జిల్లా కన్వీనర్ ఉత్తూరి గంగాధర్ తెలిపారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిరుద్యోగ యువతకు స్వయం శక్తితో సొంత వ్యాపారాలు పెట్టుకోవడానికి లక్ష నుండి నాలుగు లక్షల వరకు 60% శాతం సబ్సిడీతో రాజీవ్ యువ వికాస్ పథకాన్ని ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీలకు అర్హత కల్పి ంచినట్టే ఆర్థికంగా వెనుకబడిన అగ్రవర్ణ పేదలకు కూడా కల్పించాలని అసెంబ్లీ సమావేశాలలో ప్రభుత్వం దృష్టికి తీసుకుపోయి మాజీ మంత్రి ఎమ్మెల్సీతాటిపర్తి జీవన్ రెడ్డి అర్హత సాధించేలా కృషి చేశారని కొనియాడారు. ఈబీసీ లకు రాజీవ్ యువ వికాస్ పథకంలో అవకాశం కల్పించినఎమ్మెల్సీ జీవన్ రెడ్డికి సోమవారం జగిత్యాల విద్యానగర్ శ్రీ వాసవి ఆర్య వైశ్య సంఘం అధ్యక్షులు మామిడి శ్రీనివాస్, కొల్లూరి శ్రీనివాస్ ,పల్లెర్ల లింగన్న ,యాంసాని హరీష్ ,కాంతయ్య సంఘ సభ్యులు జగిత్యాల జిల్లా ఆర్యవైశ్య మహాసభ హక్కుల పోరాట కమిటీ కన్వీనర్ ఉత్తూరి గంగాధర్ లు కలిసి కృతజ్ఞతలు తెలిపారు.

# సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు అశోక్‌కు మాతృ వియోగం

### నివాళులర్పించిన సిపిఐ జిల్లా కార్యదర్శి మర్రి వెంకటస్వామి



**ప్రజాపక్షం/చిగురుమామిడి :** భారత కమ్యూనిస్టు పార్టీ సీనియర్ నేత, జిల్లా కార్యవర్గ సభ్యుడు బోయిని అశోక్, సిపిఐ రేకొండ గ్రామ శాఖ కార్యదర్శి వల్లభాయ్ పటేల్ మాతృమూర్తి అనారోగ్యంతో బాధపడుతూ సోమవారం ఉదయం చికిత్స పొందుతూ మృతి చెందారు. మరణ వార్తను తెలుసుకున్న సిపిఐ జిల్లా కార్యదర్శి మర్రి వెంకటస్వామి, సిద్దిపేట జిల్లా కార్యదర్శి మంద పవన్‌తో కలిసి బోయిని చిలకమ్మ పార్థివ దేహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. అటు పిమ్మట బోయిని అశోక్, బోయిని వల్లభాయ్ పటేల్, బోయిని వీరయ్యను ఓదార్చి సానుభూతిని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు అందె స్వామి, జిల్లా కౌన్సిల్ సబ్యులు ముద్రకోల రాజయ్య, కొయ్యడ సృజన్ కుమార్,సిపిఐ మండల శాఖ కార్యదర్శి నాగెల్లి లక్ష్మారెడ్డి, ఎలగందుల రాజయ్య, ప్రజాపక్షం బ్యూరో పంజాల శ్రీనివాస్, రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు కాంతాల శ్రీనివాస్ రెడ్డి, సింగిల్ విండో డైరెక్టర్ చాడ శ్రీధర్ రెడ్డి, విలాసాగరం అంజయ్య, పరకాల కొండయ్య, సీతారాంపూర్ తాజా మాజీ సర్పంచ్ గోలిబాపి రెడ్డి, జాగిరి సత్యనారాయణ, వివిధ గ్రామాల సిపిఐ నాయకులు పాల్గొన్నారు.

# రైతుల సంక్షేమం కోసం పాలకవర్గం కృషి




**ప్రజాపక్షం/కొత్తపల్లి :** సంఘం అభివృద్ధి, రైతుల సంక్షేమం కోసం పాలకవర్గం కృషి చేస్తుందని కరీంనగర్ ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం అధ్యక్షుడు పెండ్యాల శ్యాం సుందర్ రెడ్డి అన్నారు. మంగళవారం ప్యాక్స్ సర్వసభ్య సమావేశాన్ని సంఘ కార్యాలయంలో నిర్వహించారు. అధికారులు వార్షిక బడ్జెట్‌ను వినిపించారు. రైతులు ఆయా గ్రామాల్లో ఎదుర్కొంటున్న సమస్యలను సభ్యుల దృష్టికి తీసుకువచ్చారు. ఈ సందర్భంగా శ్యాంసుందర్ రెడ్డి మాట్లాడుతూ జిల్లాలోని కరీంనగర్ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాన్ని నాబార్డ్ సంస్థ పైలట్ ప్రాజెక్ట్ కింద ఎంపిక చేశారని, నాబార్డు ద్వారా వచ్చే నిధులతో రానున్న రోజుల్లో ప్రతి గ్రామంలో ఎరువులు, విత్తన కేంద్రాలను, శీతల గిడ్డంగులను, పెట్రోల్ బంకులు ఏర్పాటు చేసేందుకు వీలు కలుగుతుందన్నారు. రైతులు వరి కోతలు మొదలు పెట్టారని, వచ్చే నెల రెండో వారం నుంచి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు కోసం ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామన్నారు. రైతులు నాణ్యమైన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాల వద్దకు తీసుకువచ్చిన మద్దతు ధర పొందాలని కోరారు. ఈ సమావేశంలో వైస్ చైర్మన్ ఆంజనేయులు, డైరెక్టర్లు లత, శంకరయ్య, నర్సయ్య, లింగయ్య, లక్ష్మి , బోనాల తిరుమలయ్య, ఎల్లయ్య, మూల వెంకట రవీందర్ రెడ్డి, మహేందర్, సీఈవో మేకల రమేష్, రైతులు పాల్గొన్నారు.

# అధికారులకు ఫిర్యాదు చేసినా చర్యలు లేవు


తేది: 24-03-2025
శ్రీయుత గౌరవనీయులైన జిల్లా కలెక్టర్ , జగిత్యాల గారికి,

**ప్రజాపక్షం/మల్లాపూర్ :** ప్రభుత్వ భూమిలో ఎన్ఎల్ఎం స్కీం కింద గొర్రెల షెడ్డు నిర్మించి ప్రభుత్వ సబ్సిడీ రుణాలు పొందిన బిఆర్ఎస్ నాయకుడు డీలర్ మల్లయ్యపై చర్యలు తీసుకోవాలని అధికారులకు విన్నవించుకున్న పట్టించుకోవడం లేదని కోరుతూ గ్రామానికి చెందిన చెర్ల సతీష్ అనే వ్యక్తి ప్రజావాణిలో జిల్లా కలెక్టర్‌కు సోమవారం పిర్యాదు చేశారు. 394 సర్వే నెంబర్‌లో నాలుగు ఎకరాల తొమ్మిది గుంటల ప్రభుత్వ భూమిలో గొర్ల షెడ్డు అక్రమంగా నిర్మించాడని, తన భూమిని ఆక్రమించాడని ఎమ్మార్వో ఆర్‌డివోలకు వెటర్నరీ అధికారులకు పిర్యాదు చేయడంతో నిర్మాణం ఆపివేసి కోర్టు ఆర్డర్ ద్వారా తొలగించాడని, కానీ తిరిగి మరల అదే సర్వే నెంబర్‌లో నిర్మాణం చేపడుతున్నాడని వెటర్నరీ రెవెన్యూ, సంబందిత బ్యాంక్ మేనేజర్, కాసులకు కక్కుర్తి పడి అక్రమంగా అనుమతులుఇవ్వడమే కాకుండా 40లక్షల రుణంతో పాటు 25లక్షల ప్రభుత్వ సబ్సిడి కూడా పొందేలా సహకరించారని కలెక్టర్‌కు తెలిపారు. ప్రభుత్వం ఇచ్చిన సబ్సిడిని దుర్వినియోగపరిచి కొద్దిపాటి గొర్రెలను కొనుగోలు చేశాడని పిర్యాదు చేసినా అధికారులు అక్రమాలు చేస్తున్న మల్లయ్యకే సహకరిస్తున్నారని, అధికారులు పూర్తి స్థాయిలో విచారణ చేపట్టి సబ్సిడి రుణం పొందడానికి సహకరించిన మల్లాపూర్ యూనియన్ బ్యాంక్ మేనేజర్, రెవెన్యూ అధికారులు చర్యలు తీసుకునిఅక్రమంగా పొందిన సబ్సిడి రుణాన్ని అధికారులు స్వాధీనం చేసుకుని, ఎలాంటి అక్రమ నిర్మానాలకు అనుమతులు ఇవ్వకుండా ప్రభుత్వ భూమిని కబ్జాలు చేయకుండా కాపాడాలని ఇలాంటి అన్యాయం ఎవరికి జరగకుండా పునరావృతం కాకుండా చూడాలని కలెక్టర్‌కు ఇచ్చిన వినతి పత్రంలో కోరారు.




## గణిత ఒలంపియాడ్‌లో అల్ఫోర్స్ విద్యార్థులకు బంగారు పతకాలు

**ప్రజాపక్షం/కరీంనగర్ ప్రతినిధి :** కరీంనగర్‌లోని కొత్తపల్లిలో గల అల్ఫోర్స్ ఇ టెక్నో స్కూల్ విద్యార్థులకు జోనల్ స్థాయి గణిత ఒలంపియాడ్‌లో అత్యధిక సంఖ్యలో పతకాలు సాధించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన అభినందన సభకు ముఖ్య అతిధిగా అల్ఫోర్స్ విద్యాసంస్థల చైర్మన్ వి.నరేందర్ రెడ్డి హాజరై మాట్లాడారు. విద్యార్థులకు గణితం పట్ల అవగాహన కల్పించడమే కాకుండా వాటిలోని అంశాలను సమగ్రంగా విద్యార్థులకు విశ్లేషణాత్మకంగా తెలపాలన్నారు. విద్యార్థులకు తరగతి గదుల్లో ప్రతి అంశం గురించి అవగాహన కల్పించి విషయాలను తెలియపర్చడం జరుగుతుందన్నారు. పాఠశాలలో ఇచ్చిన ప్రోత్సాహంతో వివిధ పోటీ పరీక్షలకు ఎంపిక చేస్తూ విజయం సాధింపజేస్తున్నామని చెప్పారు. ఈ క్రమంలో ఇటీవల కాలం యస్ఓఎఫ్ వారు నిర్వహించిన జోనల్ స్థాయి గణిత ఒలంపియాడ్‌లో పాఠశాలకు చెందిన జతిన్ సిద్దార్థ్, సాయి విగ్నేష్ (4వ), పి.మయాంక్ పేరటి, ఎ.విహాన్ కృష్ణ, జోయెల్ దేవిన్ (5వ), బి.కార్తికేయ (6వ), తన్మయి బొల్లి , అవంతిక తిపిరెడ్డి (7వ) తదితర విద్యార్థులు అసమాన ప్రతిభను కనబర్చి విజేతలుగా నిలవడమే కాకుండా బంగారు పతకాలు సాధించి అత్యధిక సంఖ్యలో జోనల్ స్థాయిలో చాలా ప్రశంసనీయమైన ఫలితాలను సాధించారు. ఈ సంధర్భంగా నరేందర్ రెడ్డి విద్యార్థులకు పుష్పగుచ్చాలను అందజేసి అర్హత పత్రాలను అందజేసి శుభాభినందనలు తెలియజేశారు.

## మలేషియన్ పోటీలకు విద్యార్థి ఎంపిక హర్షణీయం



**ప్రజాపక్షం/ముత్తారం :** పెద్దపల్లి జిల్లా ముత్తారం మండలంలోని దర్యాపూర్ మాడల్ పాఠశాలకు చెందిన ఇంటర్మీడియట్ విద్యార్థిని మెట్టు హాసిని ఎంపీసీ 2023–2025 రెండో సంవత్సరం పూర్తి చేసిన విద్యార్థిని మలేషియాలో నిర్వహించబడుతున్న మలేషియన్ టోర్నమెంట్ కు హాసిని ఎంపికైనట్లు మాడల్ పాఠశాల, కళాశాల ప్రిన్సిపల్ కేసరి సంతోష్ కుమార్ తెలిపారు. విద్యార్థి భవిష్యత్ ప్రయత్నాలలో విజయాన్ని సాధించాలని పాఠశాల మద్యపాక బృందం మనసారా ఆకాంక్షించారు. విద్యార్థి ఎంపిక పట్ల అధ్యాపకులు శాలువలతో ఘనంగా సన్మానించారు. అలాగే విద్యార్థిని విద్యార్థుల తోపాటు తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేశారు.

## దొంగల బీభత్సం... ఒకే రోజు 8 ఇండ్లలో చోరీ



**ప్రజాపక్షం/శంకరపట్నం :** శంకరపట్నం మండల పరిధిలోని లింగాపూర్ గ్రామంలో దొంగల బీభత్సం సృష్టించారు. కరీంనగర్ జిల్లా మానకొండూర్ నియోజకవర్గం లింగాపూర్ గ్రామంలో ఆదివారం రాత్రి దొంగలు తాళం వేసి ఉన్న ఇండ్లను టార్గెట్ చేసి ఒకే రోజు దాదాపు 8 ఇండ్లలో చోరీకి పాల్పడి నగదు, బంగారం, వెండి ఎత్తుకుపోయినట్లు గ్రామస్తులు తెలిపారు. బాధితులు బోరున విలపిస్తుండగా గ్రామస్తులు దొంగల భయంతో ఆందోళన చెందుతున్నారు. లింగాపూర్ గ్రామంలో కొన్ని కుటుంబాలు తీర్థయాత్రలకు, జాతరల నేపథ్యంలో ఇండ్లకు తాళం వేసి వెళ్లగా అది గమనించిన గుర్తు తెలియని దొంగలు తాళం వేసిన ఇండ్లను ఎంచుకున్నారు. ఒకే రోజు రాత్రి 8 ఇండ్లలో చోరీకి పాల్పడి అందిన కాడికి దోచుకున్నారు. స్థానికులు గమనించి ఇంటి యజమానులకు తెలియజేసి కేశవపట్నం పోలీసులకు సమాచారం అందించారు. సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు క్లూస్ టీం సహాయంతో నమూనాలను సేకరించి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. సంఘటనా స్థలంలోని దొంగిలించబడిన ఇండ్లలో హుజురాబాద్ ఏసిపి శ్రీనివాస్ జి., సిఐ పులి వెంకట్, ఎస్సై కొత్తపల్లి రవిలతో కలిసి పరిశీలించారు. దర్యాప్తు వేగవంతం చేసి దొంగలను పట్టుకుంటామని ఏసిపి తెలిపారు.



## జిల్లా ప్రధాన న్యాయమూర్తిని మర్యాదపూర్వకంగా కలిసిన ఎస్పీ

**ప్రజాపక్షం/రాజన్న సిరిసిల్ల ప్రతినిధి :** రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రిన్సిపల్ డిస్ట్రిక్ట్ అండ్ సెషన్స్ జడ్జి ప్రేమలతను సోమవారం రోజున కోర్టు ప్రాంగణంలో జిల్లా ఎస్పీ మహేష్ బి గితే మర్యాదపూర్వకంగా కలిసి పూలమొక్కను అందజేశారు. పెండింగ్ కేసుల గురించి చర్చించారు. కేసులు పరిశీలించి నేరస్తులుగా రుజువైన వారికి శిక్ష పడే విధంగా చూడాలని ఈ సందర్భంగా చర్చించారు.

## క్షయవ్యాధిపై అవగాహన

**ప్రజాపక్షం/ఎల్లారెడ్డిపేట :** మండలంలోని బొప్పాపూర్ ఆరోగ్యకేంద్రంలో ప్రపంచ క్షయవ్యాధిపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు.మంగళవారం ఎల్లారెడ్డిపేట మండల వైద్యాధికారిణి సరియా అంజుమ్ ఆధ్వర్యంలో ర్యాలిని తీశారు. ప్రతి ఒక్కరు తెమడ పరీక్షలు చేయించుకోవాలని అన్నారు. క్షయ నివారణకు ప్రతిఒక్కరు సహకరించాలని దగ్గు, ఆకలి మందగించడం, రాత్రిపూట చెమటలు రావడం లాంటివి క్షయవ్యాధి లక్షణాలు అని అన్నారు.కార్యక్రమంలో ఆరోగ్యసిబ్బంది రజని, సుపర్వైజర్ పద్మ,ఏఎన్ఎంలు పద్మజ, ప్రవీణకుమారి ఉన్నారు.

## పంట నష్టపోయిన రైతులను ఆదుకోవాలి

కలెక్టర్‌కి వినతి పత్రం



**ప్రజాపక్షం/చందుర్తి :** గత రెండు రోజుల క్రితం మండలంలో కురిసిన వడగళ్ళ వానతో నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని కోరుతూ చందుర్తి మండల రైతు సంక్షేమ సంఘం అధ్యక్షులు మర్రి రాజు ఆధ్వర్యంలో పలువురు రైతులతో కలిసి సోమవారం ప్రజావాణిలో జిల్లా కలెక్టర్‌కి వినతి పత్రం అందజేశామని మండల రైతు సంక్షేమ సంఘం మాజీ అధ్యక్షులు చిలుక పెంటయ్య తెలిపారు. సంబంధిత అధికారుల తో క్షేత్ర స్థాయిలో సర్వే చేసి పంట నష్టపోయిన రైతులకు ఎకరాకు రూపాయలు 25 వేలు అందజేయాలని డిమాం డ్ చేశారు. నష్ట పరిహారం అందజేయడం లో ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తే ప్రభుత్వ కార్యాలయాలు ముట్టడిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మూడపెల్లి మాజీ సర్పంచ్ చిలుక అంజిబాబు, రామస్వామి, రవీందర్ రెడ్డి, పరుశురాం సాగర్, రాజేశం పాల్గొన్నారు.

# బిఎస్‌పితోనే బహుజనుల హక్కుల సాధన

బిఎస్పీ నియోజకవర్గ ఇంచార్జి పచ్చిమట్ల రవీందర్‌గౌడ్

సుందరగిరిలో బిఎస్పీలో చేరిన యువత



**ప్రజాపక్షం/చిగురుమామిడి :** బహుజనుల హక్కుల సాధన కోసం ఉద్యమించే ఏకైక పార్టీ బహుజన సమాజ్ పార్టీ అని బిఎస్పీ హుస్నాబాద్ నియోజకవర్గ ఇంచార్జి పచ్చిమట్ల రవీందర్ గౌడ్ అన్నారు. కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం సుందరగిరి గ్రామంఓ ఎలగందుల శ్రావణ్‌తో పాటు కొందరు యువకులు సోమవారం బిఎస్పీలో చేరారు. ఈ సంధర్భంగా యువకులను సీనియర్ నాయకులు మారపల్లె సుధాకర్, పార్టీ ఇంచార్జి రవీందర్ గౌడ్‌లు కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. అనంతరం వారు మాట్లాడారు. కాన్షీరాం, జ్యోతిబాపూలే, అంబేద్కర్ వంటి మహనీయుల సిద్దాంతాలతో దేశానికి గుండెకాయ లాంటి ఉత్తర ప్రదేశ్‌లో బహుజనులను చైతన్యపరిచి నాలుగుసార్లు బిఎస్పీ అధికారంలోకి రావడం జరిగిందన్నారు. దేశంలో అన్ని రాష్ట్రాలు, దేశం లక్షల కోట్ల అప్పుల్లో ఉన్నప్పటికీ ఉత్తరప్రదేశ్ రాష్ట్రం మిగులు బడ్జెట్‌తో అక్కడి ప్రజలపై రూపాయి అప్పు లేకుండా పరిపాలన చేసిన ఘనత బిఎస్పీకే దక్కుతుందన్నారు. తెలంగాణలో ప్రతి తలకాయకు రెండు లక్షల నలభై వేల రూపాయల అప్పు ఉందన్నారు. ఇక్కడ సోమరిపోతులను తయారు చేస్తుందన్నారు. తెలంగాణలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం ఉత్తర ప్రదేశ్ రాష్ట్రంలో పరిపాలన చేసిన విధానాన్ని ఇక్కడి సీఎం రేవంత్ రెడ్డి, కేంద్రంలోని బిజెపి ప్రభుత్వంలో గల ప్రధాని మోదీ ఆలోచన చేయాలని కోరారు. కార్యక్రమంలో ఎలగందుల శ్రవణ్, దివాకర్, ప్రశాంత్, శ్రీనివాస్, కుమార్, శ్రీకాంత్ తదితరులున్నారు.

# బాధితుల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా గ్రీవెన్స్ డే

గ్రీవెన్స్ డేలో 13 ఫిర్యాదులు స్వీకరణ

జిల్లా ఎస్పీ మహేష్ బి.గితే



**ప్రజాపక్షం/రాజన్న సిరిసిల్ల ప్రతినిధి :** ప్రజల వద్ద నుండి పిర్యాదులు స్వీకరించి సమస్యల పరిష్కారమే లక్ష్యంగా బాధితులకు సత్వర న్యాయం చేయడానికి ప్రతి సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో గ్రీవెన్స్ డే కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని జిల్లా ఎస్పీ మహేష్ బి.గితే తెలిపారు. సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో గ్రీవెన్స్ డే కార్యక్రమానికి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఆర్జీదారుల నుండి 13 పిర్యాదులు స్వీకరించి, ఆయా పోలీస్ స్టేషన్ల అధికారులకు ఫోన్ చేసి బాధితుల సమస్యలను చట్టపరంగా త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ పోలీస్ సేవలు మరింత చేరువ చేయడమే లక్ష్యంగా ప్రజా సమస్యలు పరిష్కరించే విధంగా కృషి చేయడం జరుగుతుందని పోలీస్ అధికారులు, సిబ్బంది పోలీస్ స్టేషన్‌కు వచ్చిన ఫిర్యాదుదారులతో మర్యాదపూర్వకంగా ప్రవర్తించి, వినతులు పిర్యాదులు స్వీకరించి, అవసరమైతే క్షేత్రస్థాయిలో పరిశీలించి చట్టప్రకారం బాధితులకు న్యాయం జరిగే విధంగా చూడాలని అన్నారు. తద్వారా ఫిర్యాదుదారునికి పోలీస్ శాఖపై భరోసా, నమ్మకం కలుగుతుందని అన్నారు. గ్రీవెన్స్ డేలో వచ్చిన ఫిర్యాదులు ఆన్‌లైన్‌లో పొందుపరుస్తూ ఏ మేరకు పరిష్కారం అయ్యాయో ఎప్పటికప్పుడు సమీక్షించుకుంటూ ప్రజలకు మరింత సమర్థవంతంగా సేవలందించడం జరుగుతుందని అన్నారు.

# స్నేహం గొప్పదనం చాటిన పాఠశాల స్నేహితులు



**ప్రజాపక్షం/ముత్తారం :** స్నేహం ఒక్కోసారి రక్త సంబంధాలకన్నా గొప్పదిగా నిలుస్తుంది. 1997–1998 బ్యాచ్‌కి చెందిన పదవ తరగతి పూర్వ విద్యార్థులు అడవిశ్రీరాంపూర్ జడ్‌పిహెచ్‌ఎస్ స్కూల్ విద్యార్థులు ఇదే విషయాన్ని మరోసారి నిరూపించారు. చిన్ననాటి స్నేహితురాలు అరుణ అనారోగ్యంతో బాధపడుతుందని తెలిసిన వెంటనే, వారు తనను కలిసేందుకు కరీంనగర్‌లోని అన్నపూర్ణ అనాథాశ్రమానికి వెళ్లారు. ఆమె ఆరోగ్య పరిస్థితి చూసి చలించిన స్నేహితులు, తమ ప్రస్తుత బాధ్యతల మధ్య కూడా ఒకరి నుండి ఒకరికి సంప్రదిస్తూ ఆమెకు సహాయం చేయాలని నిర్ణయించుకున్నారు. ఈ సందర్భంగా స్నేహితులు కలిసి 30,000 వేల రూపాయలు సేకరించి ఆమె కుటుంబ సభ్యులకు ఆర్థిక సహాయం అందజేశారు. స్నేహితులు మిమ్మల్ని ఎప్పటికీ వదిలిపెట్టరు. దారుల్లో ఎంత దూరమైనా, స్నేహబంధం మమ్మల్ని తిరిగి కలిపింది, అన్నారు. స్నేహితుల్లో ఒకరైన అమ్ము శ్రీనివాస్. అరుణ నవ్వు తిరిగి మళ్లీ చూడటానికి ఈ చిన్న ప్రయత్నం చేశాం, అని మరో స్నేహితురాలు ప్రణిత అన్నారు. ఈ గొప్ప కార్యక్రమంలో భాగ్యలక్ష్మి , అమ్ము శ్రీనివాస్, గోపగని శ్రీనివాస్, ప్రణిత, రజిత, కరుణ, గట్టు రమేష్, వెల్పూరి సంపత్ రావు, అమ్ము కిరణ్, కొత్తిరెడ్డి రవీందర్ రెడ్డి, గిరి వీరేందర్, పొన్నం శంకర్ తదితరులు పాల్గొన్నారు. స్నేహం అంటే అర్థం కలిసి ఉండడం కాదు, అవసరంలో అండగా నిలవడం, అని అభిప్రాయపడ్డ గోపగని శ్రీనివాస్. ఈ కార్యక్రమం వారి స్నేహబంధాన్ని మరింత బలపరిచింది.అరుణకు ఆర్థిక సహాయం అందించిన తర్వాత, స్నేహితులు ఆమెకు మానసిక ఉత్సాహం కల్పిస్తూ, ఆరోగ్య సమస్యలపై దైర్యంగా ముందుకు సాగాలని ప్రోత్సహించారు.ఈ సంఘటన స్నేహబంధం యొక్క గొప్పదనాన్ని మరోసారి చాటిచెప్పింది. మన చిన్నస్కూల్ రోజుల్లో మొదలైన బంధం ఇన్ని సంవత్సరాల తర్వాత కూడా అనుకోని పరిస్థితుల్లో మాకు కొత్త దారి చూపింది, అని వెల్పూరి సంపత్ రావు వ్యాఖ్యానించారు.ఆపద సమయంలో ఏకమై స్నేహితురాలికి తోడుగా నిలిచిన ఈ స్నేహితులు సామాజికంగా ప్రతి ఒక్కరికీ ఆదర్శంగా నిలిచారు.

## ఆశావర్కర్లకు అండగా బిఆర్‌ఎస్ పార్టీ నాయకులు

**ప్రజాపక్షం/ వేములవాడ:** తెలంగాణ రాష్ట్రంలో ప్రజాపాలన కొనసాగుతలేదని లాఠీ రాజ్యమేలుతోందనీ హక్కుల కోసం డిమాండ్ల కోసం నీలదిస్తే ఆర్ధరాత్రి అరెస్టుల పర్వం కొనసాగుతుందని వేములవాడ బిఆర్‌ఎస్ సీనియర్ నాయకులు నిమ్మశెట్టి విజయ్, రామతీర్థపు రాజు, సిరిగిరి రామచంద్రం ఆరోపించారు. తమ డిమాండ్ల కోసం సోమవారం రోజున అసెంబ్లీ ముట్టడికి బయలుదేరిన ఆశా వర్కర్ను పోలీసులు ముందస్తు అరెస్టు చేయడాన్ని తీవ్రంగా ఖండించి బిఆర్‌ఎస్ పార్టీ పక్షాన ఆశ వర్కర్లకు మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన మాట ప్రకారం ఆశ వర్కర్లకు న్యాయం చేయాలని కోరారు. ఆశ వర్కర్లను ముందస్తు అరెస్టు చేయడం అంటే స్త్రీ జాతిని అవమానించినట్టని అన్నారు. ఆశా వర్కర్ల సమస్య పరిష్కారం అయ్యేంతవరకు బిఆర్‌ఎస్ పార్టీ తరపున మద్దతు తెలుపుదామని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు మాజి కౌన్సిలర్లు మారం కుమార్, గోలి మహేష్, కుమ్మరి శ్రీనివాస్, నరాల శేఖర్, రాంపల్లి రాంబాబు, షేక్ పర్వేజ్, ఉమర్, రఫీ పాల్గొన్నారు.

## అంగరంగ వైభవంగా లక్ష్మీ దేవర బోనాలు



**ప్రజాపక్షం/ముత్తారం :** ఆదివాసుల ఆరాధ్య దైవమైన లక్ష్మి దేవర బోనాల జాతర అంగరంగ వైభవంగా లక్ష్మి దేవర కుల పెద్దల ఆధ్వర్యంలో ఘనంగా జరిపించారు. పెద్దపల్లి జిల్లా ముత్తారం మండలంలోని పారుపల్లి గ్రామపంచాయతీ పరిధిలోని శాత్రాజుపల్లి గ్రామంలో ఆదివాసుల ఆరాధ్యదైవం లక్ష్మి దేవర బోనాలు సంఘం ఆధ్వర్యంలో సోమవారం అంగరంగవైభవంగా నిర్వహించారు. గిరిజన కులస్తుల అత్యంత భక్తిశ్రద్దలతో అమ్మవారికి మొక్కులు సమర్పించారు. మహిళలు నియమనిష్ఠలతో బోనాలు సమర్పించారు. లక్ష్మి దేవర ప్రతిమలను ఊరేగింపుగా లక్ష్మి దేవర ఆలయంలో లక్ష్మి దేవర ఆలయం ముందు పట్నాలు వేశారు. కుడుక, రవిక, కుంకుమ, పసుపు కానుకలుగా సమర్పించారు. కోరిక కోర్కెలు తీరి కొంగు బంగారమగునని గిరిజన ప్రజల ప్రగాఢ నమ్మకం. లక్ష్మి దేవర బోనాలు, పట్నాలను తిలకించడానికి చుట్టు ప్రక్కల గ్రామాల సందర్శకులు, గిరిజన కులస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఎండ తీవ్రత, పరిసరాల పరిశుభ్రత, ప్రభుత్వ పథకాలపై కళా ప్రదర్శన



**ప్రజాపక్షం/రుద్రంగి :** రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు జిల్లా సమాచార పౌర సంబంధాల శాఖ ఆధ్వర్యంలో రుద్రంగి మండల కేంద్రం, 10వ వార్డులో తెలంగాణ సాంస్కృతిక సారథి పొత్తూరి రాజు కళా బృందం కళా ప్రదర్శన ఇచ్చారు. ఎండ తీవ్రత పై తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఆరు గ్యారంటీలను అర్హులైన ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని పాట, మాట ద్వారా చక్కని కళా ప్రదర్శన ఇచ్చారు. అదే విధంగా గ్రామంలో ఉన్నటువంటి ప్రతి ఒక్కరు కూడా గ్రామపంచాయితీ సిబ్బందికి తడి, పొడి చెత్తను వేరు వేరు చేసి గ్రామ పంచాయతీ సిబ్బందికి అందించాలని, అదే విధంగా పరిసరాల పరిశుభ్రత, సీజనల్ వ్యాధుల పై చక్కని పాటలు పాడి ప్రజలను చైతన్యపరిచారు. అదే విధంగా సీజనల్ వ్యాధులు పట్ల ప్రతి ఒక్కరు తగు జాగ్రత్తగా ఉండాలని, తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. పచ్చదనం పరిశుభ్రతపై గ్రామ ప్రజలకు పాటల ద్వారా అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సాంస్కృతిక సారథి వేములవాడ టీం లీడర్ పొత్తూరి రాజు, కళాకారులు గడ్డం దేవయ్య, పూడూరు సంజీవ్, అంతడ్పుల ఝాన్సీ, లావణ్య, కిన్నెర శ్రీలత, అనుముల శిరిష, గ్రామ ప్రజలు అధికారులు పాల్గొన్నారు.

## ఫీజు రీయింబర్స్‌మెంట్ చెల్లించాలి

**ప్రజాపక్షం/వేములవాడ టౌన్:** శాతవాహన యూనివర్సిటీ ప్రైవేట్ డిగ్రీ అండ్ పీజీ కళాశాల మేనేజ్మెంట్ అసోసియేషన్ సోమవారం శాతవాహన యూనివర్సిటీలో ఉన్నటువంటి ప్రైవేట్ కళాశాలలు ఎదుర్కొంటున్నటువంటి సమస్యలను సంబంధిత రిజిస్టర్ మరియు పరీక్షల నియంత్రణ అధికారికి వివరించారు. ఇదే సందర్భంగా సుప్మా అధ్యక్షులు వెంకటేశ్వర రావు మాట్లాడుతూ గతంలో ప్రభుత్వం ఇచ్చినటువంటి ఫీజు రియంబర్స్మెంట్ హామీలను నెరవేర్చకపోవడం వలన రాష్ట్ర సంఘం ఆదేశాల మేరకు రెండవ, నాల్గవ ,ఆరవ సెమిస్టర్ పరీక్షల తేదీలను ప్రకటించకూడదని, అట్టి తేదీలను ప్రకటించి,పరీక్షలు నిర్వహించడానికి ముందుకు వచ్చినట్టయితే అట్టి పరీక్షలను బహిష్కరిస్తామని వినతి పత్రం ఇచ్చారు. గత 20 నెలలుగా ప్రభుత్వం ఫీజు బకాయిలు చెల్లించకపోవడం వలన చాలా మంది యాజమాన్యాలు అనేక రకాల ఇబ్బందులకు గురవుతున్నారని ఆర్థికంగా చాలా నష్టపోతున్నారని ఆయన అన్నారు. ఈ విషయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి రీయింబర్స్మెంట్ విడుదల చేయడంలో మీ వంతు పాత్ర పోషించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సుప్మా అధ్యక్షులు వెంకటేశ్వర రావు, ప్రధాన కార్యదర్శి శ్రీపాద నరేష్, రాజన్న జిల్లా ఉపాధ్యక్షులు అయాచితుల జితేందర్ రావు, ఓరగంటి విష్ణు పలు విద్యాసంస్థల కరస్పాండెంట్స్ పాల్గొన్నారు.

## నిరుపేదలకు వరం సిఎం సహాయనిధి



**ప్రజాపక్షం/నిజాంసాగర్:**సిఎం సహాయనిధి నిరుపేదలకు వరంగా మారిందని పిట్లం ఎఎంసి చైర్మెన్ చీకోటి మనోజ్‌కుమార్ అన్నారు. సోమవారం నిజాంసాగర్ మండలకేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో పలువురు లబ్దిదారులకు సీఎం సహాయనిధి చెక్కులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో నిజాంసాగర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఏలే మల్లికార్జున్, పిట్లం సీనియర్ నాయకులు అడ్వకేట్ రాంరెడ్డి పాల్గొన్నారు.

## కాంగ్రెస్ సీనియర్ కార్యకర్త గుండెపోటుతో మృతి

**ప్రజాపక్షం/నిజాంసాగర్:** మండలంలోని మాగి గ్రామానికి చెందిన కాంగ్రెస్ సీనియర్ కార్యకర్త మెంగారం భీమయ్య గుండెపోటుతో సోమవారం మృతిచెందాడు. నిజాంసాగర్ పిట్లం రహదారి పక్కన తన పొలానికి వెళ్ళిన ఆయనకు గుండెపోటు రావడంతో గమనించిన స్థానికులు అతన్ని హైదరాబాద్ ఆసుపత్రికి అంబులెన్స్‌లో తరలిస్తుండగా మార్గమధ్యలో ఆయన మరణించినట్లు వారి కుటుంబీకులు పేర్కొన్నారు. ఆయన మృతికి స్థానిక ప్రజాప్రతినిదులు, నాయకులు తమ ప్రగాఢసానుభూతి,సంతాపంవ్యక్తపరిచారు.

## ప్రజావాణికి 82 ఫిర్యాదులు

**ప్రజాపక్షం/నిజామాబాద్ ప్రతినిధి :**ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని కలెక్టర్ రాజీవ్‌గాంధీ హన్మంతు అధికారులకు సూచించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 82 ఫిర్యాదులు అందాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను కలెక్టర్‌తో పాటు అదనపు కలెక్టర్లు అంకిత్, కిరణ్‌కుమార్, జెడ్‌పి సిఇఒసాయగౌడ్, డిపిఒ శ్రీనివాస్, ఆర్డీఓ రాజేంద్రకుమార్, మెప్మా పిడి రాజేందర్‌లకు విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు. కాగా అర్జీలను పెండింగ్‌లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ సమస్యలను సత్వరమే పరిష్కరించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## కాపు సంఘానికి బోరు వేయించిన కాంగ్రెస్ నాయకులు

**ప్రజాపక్షం/బాన్సువాడ:**బీర్కూర్ మండలంలోని బరంగ్ ఎడిగి గ్రామంలోని మున్నూరు కాపు సంఘ కళ్యాణ మండపానికి కాంగ్రెస్ నాయకులు యలమంచిలి శ్రీనివాస్ రావు తన సొంత ఖర్చులతో బోరు వేయించారు. ఈ సందర్భంగా మున్నూరు కాపు సభ్యులు కాంగ్రెస్ నాయకులు యలమంచిలి శ్రీనివాస్‌రావుకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో ద్రోణవల్లి సతీష్, డిసిసిబి డైరెక్టర్ కమలాకర్ రెడ్డి, నసురుల్లాబాద్ పార్టీ మండల అధ్యక్షులు నందు పటేల్, నాయకులు బద్యానాయక్, అనిల్, శ్రీనివాస్, లక్ష్మణ్, గంగప్ప, మొయినోద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

# పన్ను చెల్లించని వారెవరైనా చర్యలు తప్పవు



**ప్రజాపక్షం/చెన్నూరు :**ఆస్తి పన్ను చెల్లించని వారెంతవారైనా నా మున్సిపల్ చట్టం ప్రకారం చర్యలు తప్పవని చెన్నూరు మున్సిపల్ కమీషనర్ మురళీకృష్ణ హెచ్చరించారు. సోమవారం చెన్నూరు మున్సిపల్ పరిధిలోని ఫారెస్ట్ డివిజన్ కా ర్యాలయం, ఫారెస్ట్ రేంజ్ కార్యాలయానికి మున్సిపల్ సి బ్బందితో కలిసి తాళాలు వేశారు. దాదాపు 8 ఏళ్లుగా ఫా రెస్ట్ డివిజన్ కార్యాలయం 3,43,000, ఫారెస్ట్ రేంజ్ కా ర్యాలయం 70,000 మేర ఆస్తి పన్ను బకాయి ఉండగా, సంబంధిత అధికారులు నిర్లక్ష్యం వహించారని తెలిపారు. ఇటీవల పన్ను చెల్లించాలని పలుమార్లు నోటీసులు పంపినప్పటికీ స్పందించకపోవడంతో కార్యాలయాలకు తాళాలు వేసినట్లు వెల్లడించారు. గత మున్సిపల్ అధికారుల అలస త్వం వల్ల కోటి రూపాయలకు పైగా బకాయిలు మున్సిపాలిటీకి రావాల్సి వచ్చిందని, ఈ మొండి బకాయిలను వసూ లు చేయడం ద్వారా మున్సిపాలయ అభివృద్ధిని పురోగమి ంపజేయడమే లక్ష్యమని స్పష్టం చేశారు. అందుకే ఆస్తి పన్ను చెల్లించకుండా నిర్లక్ష్యం వహించే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవడం అనివార్యం అని తెలిపారు. సకాలంలో ఆస్తి పన్ను చెల్లించి మున్సిపాలయ అభివృద్ధికి సహకరించాలి అని మున్సిపల్ కమీషనర్ మురళీకృష్ణ కోరారు.

# క్షయ వ్యాధి నివారణపై అవగాహన సదస్సు



**ప్రజాపక్షం /వాంకిడి :**ప్రపంచ క్షయ వ్యాధి నివారణ దినోత్సవం సందర్భంగా వాంకిడి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డాక్టర్ వినయ్ ఉప్రే, డాక్టర్ రిషిత ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆసుపత్రి నుంచి ర్యాలీ నిర్వహించి ప్రజలకు క్షయ వ్యాధి గురించి వివరించారు. ఈ సందర్భంగా డాక్టర్లు మాట్లాడుతూ రెండు వారాలకు పైగా దగ్గు, దగ్గుతోపాటు తెమడా, తేమడాలో రక్తం రావడం, రాత్రిపూట చెమటలు పట్టడం, ఆకలి మందగించడం, బరువు తగ్గడం వంటి లక్షణాలు కనిపించిన వారిని తక్షణమే గుర్తించి ఆసుపత్రిని సంప్రదించాలన్నారు. క్షయ వ్యాధి పాజిటివ్ వచ్చినవారికి ఆరోగ్య కేంద్రం ద్వారా ఆరు నెలల పాటు ఉచిత మందులు అందుబాటులో ఉంటాయని, అలాగే నిస్తాయ్ యోజన్ పోషన్ కింద ప్రతి నెలా 1,000 రూపాయలు ఖాతాలో జమ చేయబడుతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో విస్తరణ అధికారి రవిదాస్, వైద్య సిబ్బంది పాల్గొన్నారు

# 10 లక్షల ప్రమాద బీమా చెక్కు అందజేత



**ప్రజాపక్షం / జన్నారం :**జన్నారం మండలంలోని దేవునిగూడెం గ్రామానికి చెందిన ఆజ్మీర రంగికి తెలంగాణ గ్రామీణ బ్యాంక్ రీజనల్ మేనేజర్ దాముక ప్రభుదాస్ సోమవారం 10 లక్షల రూపాయల ప్రమాద భీమా చెక్కును అందజేశారు. గత సంవత్సరం సెప్టెంబర్ మాసంలో ప్రమాదవశాత్తు మృతి చెందిన అజ్మీర రామ్ సింగ్ భార్య ఆజ్మీర రంగికి ఈ చెక్కును కిష్టాపూర్ శాఖ ఆధ్వర్యంలో అందించారు. ఈ సందర్భంగా రీజనల్ మేనేజర్ ప్రభుదాస్ మాట్లాడుతూ కిష్టాపూర్ గ్రామీణ బ్యాంక్‌లో ఖాతా కలిగి ఉండి ఎస్‌బిఐ జనరల్ ఇన్సూరెన్స్ కింద 500 రూపాయలు చెల్లించడంతో మృతుని కుటుంబానికి 10 లక్షల రూపాయలు అందించినట్లు తెలిపారు. అర్హులైన ఖాతాదారులు ఇన్సూరెన్స్ చేయించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్‌బిఐ జనరల్ మేనేజర్ సమీర్, ఎపిఎం బుచ్చన్న, తెలంగాణ గ్రామీణ బ్యాంక్ కిష్టాపూర్ శాఖ మేనేజర్ రమణ చైతన్య, బ్యాంకు సిబ్బంది పాల్గొన్నారు.

# మంచిర్యాలలో వసూళ్ల పరిపాలన: మాజీ ఎంఎల్ఎ

**ప్రజాపక్షం / మంచిర్యాల ప్రతినిధి :**మంచిర్యాలలో అక్రమంగా వసూళ్ల జరుగుతున్నాయని, ప్రేమ్ సాగర్ రావు అధికారంలోకి వచ్చినప్పటి నుంచి ఈ దుర్వినియోగం పెరిగిపోయిందని మాజీ ఎంఎల్ఎ నడిపల్లి దివాకర్ రావు ఆరోపించారు. సోమవారం తన నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ మంచిర్యాల వసూళ్ల కేంద్రంగా మారిందని, ముఖ్యంగా ప్రేమ్ సాగర్ రావు ఆధ్వర్యంలో వివిధ మార్గాల్లో భారీగా లావాదేవీలు జరుగుతున్నాయని వ్యాఖ్యానించారు. ఉమర్ మియా సొసైటీలో ఒక్కో ఇంటికి రూ.6 లక్షలు వసూలు చేయడం, 60 ఫ్లాట్ల నుంచి పెద్ద మొత్తంలో డబ్బులు తీసుకోవడం జరిగిందని ఆరోపించారు. కలెక్టర్ ఆఫీస్ వద్ద గతేడాది డిసెంబర్ 10న కూల్చిన ఇండ్లను మళ్లీ కట్టించడానికి కోట్లాది రూపాయలు లావాదేవీలు జరిగాయని తెలిపారు. వ్యాపారస్తుల నుంచి దాదాపు రూ.40 లక్షలు, కొన్ని దుకాణాలు కూల్చకుండా ఉండటానికి లక్షల్లో డబ్బులు తీసుకున్నట్లు ఆరోపించారు. ఇటిక్యాల చెరువు ఎఫ్‌టిఎల్ పరిధిలో రూ.2 కోట్ల వరకు డబ్బులు చెల్లించారని, అయితే అందులో సగమే ముట్టిందని తెలిపారు. ఎఫ్‌టిఎల్ భూములు కొనుగోలు చేసి మోసపోకండి, వాటికి పట్టా రాదని ప్రజలు గమనించాలని దివాకర్ రావు హెచ్చరించారు. బైపాస్ రోడ్డు, బెల్లంపల్లి చౌరస్తా, తిలక్ నగర్, నస్పూర్ మున్సిపాలిటీలో అనుమతుల్లేకుండా నిర్మాణాలు చేపడితే భవిష్యత్తులో కూల్చివేస్తామని స్పష్టం చేశారు. బిఆర్ఎస్ ప్రభుత్వం తిరిగి అధికారంలోకి వస్తే అక్రమ భూకబ్జాలపై కఠిన చర్యలు తీసుకుంటామని చెప్పారు.ఎక్సైజ్ అధికారులను పిలిచి ఒక్కో దుకాణం నుంచి రూ.25 వేల చొప్పున వసూలు చేసి, మొత్తం రూ.10 లక్షలు ఎంఎల్ఎకు ఇచ్చారని ఆరోపించారు. స్మశాన వాటిక పేరుతో మార్వాడి సమాజం, వైశ్య సంఘాలు, బంగారు వ్యాపారుల దగ్గర నెలకు లక్షల్లో డబ్బులు వసూలు చేస్తున్నారని పేర్కొన్నారు. ప్రేమ్ సాగర్ రావు అధికారంలోకి వచ్చినప్పటి నుంచి గంజాయి మాఫియా, భూకబ్జాలు, బెదిరింపులు పెరిగిపోయాయి అని మండిపడ్డారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు, మాజీ ప్రజా ప్రతినిధులు, టిబిజికెఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఆరోగ్య కేంద్రంలో క్షయ వ్యాధి దినోత్సవం

**ప్రజాపక్షం/నిజాంసాగర్:** ప్రపంచ క్షయ వ్యాది దినోత్సవాన్ని నిజాంసాగర్ మండలకేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలో సోమవారం వైద్యుల ఆద్వర్యంలో ఘనంగా నినర్వహించారు. ఈ సందర్బంగా వైద్యుడు డాక్టర్ రోహిత్ కుమార్ క్షయవ్యాది లక్షణాలు, మరియు దాని నివారణ గురించి ప్రజలకు అవగాహన కల్పించారు. క్షయవ్యాది రోగుల పట్ల జాలి, దయతో ఉండాలని వారి పట్ల ప్రేమను చూపాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాలకు చెందిన ఏఎన్ఎంలు, వైధ్యసిబ్బంది, సూపర్‌వైజర్లు, ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

## కల్వకుంట్ల కవితకు పిట్లంలో ఘన స్వాగతం



**ప్రజాపక్షం/పిట్లం:**ఉమ్మడి నిజామాబాద్ జిల్లా ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత బాన్సువాడ పట్టణకేంద్రంలో సోమవారం బిఆర్ఎస్ పార్టీ తరపుణ ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందుకు హాజరయ్యారు. ఇందుకు గాను ఆమె హైదరాబాద్ నుండి ఎస్ఎన్ఎ జాతీయ రహదారిపై బాన్సువాడకు వస్తుండగా మార్గమధ్యలో పిట్లం శివాజీ చౌరస్తాలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు బాణసంచా కాల్చి స్వాగతం పలికారు. కామారెడ్డి జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మెన్ సంపత్‌గౌడ్, మండల భరాస నాయకులు, మండల మహిళా నాయకుల ఆధ్వర్యంలో కవితను గజమాలతో ఘనంగా సత్కరించడమే కాకుండా పలువురు పుష్పగుచ్ఛం, శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిపి కవిత విజయ్, మాజీ జెడ్‌పిటిసి అరికెల శ్రీనివాస్‌రెడ్డి, మాజీ సర్పంచు జొన్న విజయలక్ష్మి శ్రీనివాస్‌రెడ్డి, జాగృతి నియోజకవర్గ ఇంచార్జీ లోక మనోహర్, ఎస్‌సి సెల్ అధ్యక్షుడు ఎనిగి రాజు,బిఆర్ఎస్ నాయకులు, గులాబీ సైనికులు పెద్దమొత్తంలో పాల్గొన్నారు.

## ఇంగ్లీష్ అతిథి అధ్యాపక పోస్టుకు దరఖాస్తుల స్వీకరణ

**ప్రజాపక్షం/నిజామాబాద్ ప్రతినిధి :**నగర శివారులోని నాగారం గిరిజన సంక్షేమ గురుకుల మహిళా డిగ్రీ కళాశాలలో ఇంగ్లీష్ బోధించేందుకు అర్హులైన అభ్యర్థుల నుండి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపాల్ డాక్టర్ సైదా జైనల్ ఒక ప్రకటనలో తెలిపారు. ఎంఎ, పిహెచ్‌డీ నెట్ లేదా సెట్ ఉత్తీర్ణులైన మహిళా అభ్యర్థులు ఈనెల 27వరకు తమ గురుకులంలో దరఖాస్తులు సమర్పించాలన్నారు. ఇది పూర్తి తాత్కలిక పద్ధతిన జరిగే నియామకమని, ఈనెల 28న డెమో ఆధారంగా అభ్యర్థుల ఎంపిక ఉంటుందన్నారు. పీహెచ్‌డీ పూర్తి చేసిన వారికి ప్రాధాన్యత కల్పిస్తామన్నారు.

## టిబిపై అవగాహన ర్యాలీ

**ప్రజాపక్షం / జన్నారం:**జన్నారం మండలంలోని తపాలాపూర్, తిమ్మాపూర్ పాఠశాలల్లో ప్రపంచ క్షయ వ్యాధి దినోత్సవాన్ని పురస్కరించుకుని అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు టిబి వ్యాధి వ్యాప్తి విధానం, లక్షణాలు, నివారణ మార్గాలు, నిర్ధారణ పరీక్షలు, చికిత్స, పౌష్టిక ఆహారం గురించి వివరించారు. అనంతరం విద్యార్థులు గ్రామ ప్రధాన వీధుల్లో అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది సందీప్, కొల్లూరి కమలాకర్, దుంపల తిరుపతి, ఉపాధ్యాయులు తుంగూరి గోపాల్, శ్రీనివాస్, రాజిరెడ్డి, విద్యార్థులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## కలెక్టర్‌ను కలిసిన ఆర్‌టిసి డిఎం

**ప్రజాపక్షం/నిర్మల్ టౌన్ ;**నిర్మల్ డిపోకు కొత్తగా వచ్చిన డిపోమేనేజర్ కే.పండరి నిర్మల్ జిల్లా పాలన అధికారి అభిలాష అభినవ్ ను మర్యాద పూర్వకంగా కలిశారు.బస్టాండ్ పరిశుభ్రత,మహాలక్ష్మి పథకం ప్రయాణికుల కు ఇస్తున్న సౌకర్యాల గురించి అడిగి తెలుసుకున్నారు.ప్రయాణికులకు చల్లటి త్రాగు నీరు అందించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఐ.రాజశేఖర్ పాల్గొన్నారు.

## ఆమ్‌ఆద్మీ పార్టీ ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందు

**ప్రజాపక్షం/నిర్మల్ టౌన్ :**నిర్మల్ జిల్లా కేంద్రంలో ఆమ్ అద్మీ పార్టీ తరపున సయ్యద్ హైదర్ అధ్యక్షతన ఇఫ్తార్ విందును ఏర్పాటు చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా కామారెడ్డి జిల్లా జూనియర్ సివిల్ జడ్జి కోర్టు ఇటీవలే ప్రభుత్వ ఎజీపీ గా నియమించబడిన షబానా బేగం హాజరు కావడం జరిగింది.ఇఫ్తార్ పార్టీ అనంతరం షబానాబేగం కి సయ్యద్ హైదర్ పార్టీ తరపున శాలువా తో సన్మానించారు.ఈ కార్యక్రమంలో పలువురు స్వచ్ఛంద సంస్థల అధ్యక్షులు కూడా పాల్గొనడం,ముఖ్యంగా హ్యూమన్ రైట్స్ రాష్ట్ర కార్యదర్శి సుభాష్,జిల్లా చైర్మన్ బీ.శ్రీనివాస్,సహ చట్ట పరిరక్షణ కమిటీ జిల్లా అధ్యక్షుడు సీహెచ్ వినోద్,సోఫి,ఇలియాజ్,బైంసా డివిజన్ కార్యదర్శి హుజూర్ అలీ,పలువురు విద్యా సంస్థల విద్యావేత్తలు పాల్గొన్నారు.

## రోడ్డు ఆక్రమణలు చేసి వ్యాపారాలు నిర్వహిస్తే కఠిన చర్యలు..

**ప్రజాపక్షం/నిర్మల్ టౌన్:**రోడ్డు ఆక్రమణలు చేసి వ్యాపారాలు నిర్వహిస్తే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని నిర్మల్ ఏఎస్పీ రాజేష్ మీనా హెచ్చరించారు.సోమవారం నిర్మల్ పట్టణంలోని ప్రధాన రహదారులను వారు పరిశీలించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రయాణికులకు ఇబ్బందులకు గురి చేస్తూ రోడ్డును ఆక్రమించి వ్యాపారాలు నిర్వహిస్తే వారిపై కేసులు పెడతామని హెచ్చరించారు.

## 26న ఆలయ భూముల కౌలుకు వేలం

**ప్రజాపక్షం/బోధన్:**నిజామాబాద్ జిల్లా బోధన్ పట్టణంలోనిచక్రేశ్వర శివ మందిరం పాండు తర్పలో గల ఎకరం 35గుంటల సాగు భూములకు కౌలుకు వేలంను ఈ నెల 26న నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కౌలు రెండు సంవత్సరాలు ఉంటుందని, ఈ నెల 26న ఉదయం 11గంటలకు చక్రేశ్వర శివ మందిర కార్యాలయంలో ఈ కౌలు వేలం ఉంటుందన్నారు. వేలంలో పాల్గొనేవారు ముందుగా రూ.రెండువేలు డిపాజిట్ చెల్లించివేలంపాటలో పాల్గొనాలని వారు కోరారు.

## డిపో మేనేజర్‌గా విశ్వనాథ్

**ప్రజాపక్షం/బోధన్:**నిజామాబాద్ జిల్లా బోధన్ డిపో మేనేజర్ గా విశ్వనాథం సోమవారం పదవీ బాధ్యతలు స్వీకరించారు. ఆసిఫాబాద్ డిపో నుంచి బోధన్ కు ఆయన బదిలీపై వచ్చారు. బోధన్‌లో మేనేజర్‌గా విధులు నిర్వహించిన శ్రీనివాస్ కరీంనగర్ 2 డిపోకు బదిలీ కాగా ఈ మేరకు బోధన్ డిపో మేనేజర్ విశ్వనాథ్ బాధ్యతలు స్వీకరించా రు.

## ఎల్లపల్లిలో విష ఆహారం తిని గేదె మృతి..

**ప్రజాపక్షం/నిర్మల్ రూరల్:**విష ఆహారం తిని ఓ గేద మృతి చెందగా,మిగతా 200 కు పైగా గేదెలు అస్వస్థతకు గురైన ఘటన నిర్మల్ మండలంలోని ఎల్లపల్లిలో సోమవారం రోజున చోటుచేసుకుంది.యజమాని దశరథ్ వివరాల ప్రకారం ఎల్లపల్లిలోని ఓ వ్యవసాయ క్షేత్రంలో జొన్నలేత మొలకలను తిని 200 గేదెలు అస్వస్థతకు గురయ్యాయని,ఒక మృతి చెందిందని తెలిపారు.గేద విలువ 80000 ఉంటుందని ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు.

## వసతి గృహంలో విద్యార్థులకు వైద్య పరీక్షలు



**ప్రజాపక్షం / నందిపేట్ :**నందిపేట్ మండలంలోని ఖుదావన్‌పూర్ గ్రామంలో ఉన్న వెనకబడిన, షెడ్యూల్ కులాల వసతి గృహంలో సోమవారం విద్యార్తులకు నందిపేట్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం తరపున వైద్య పరీక్షలు నిర్వహించారు. విద్యార్థులకు దగ్గు, జలుబు ఇతర వ్యాధులకు సంబంధించిన పరీక్షలు చేశారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# బదిలీలపై అధికారుల అసంతృప్తి..

**ప్రజాపక్షం/నిర్మల్ ప్రతినిధి :**నిర్మల్ జిల్లాలో ఇటీవల జరిగిన అధికారుల బదిలీల్లో అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారని ప్రచారం జరుగుతుంది.ఇష్టారీతిన బదిలీలు చేసి అధికారులను ఇబ్బంది పెడుతున్నారని.కొందరు అధికారులు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు.రాజకీయ పైరవీలు చేసుకున్నప్పటికీ న్యాయం చేయడం లేదని,రాజకీయ నాయకుల పైరవీలకు ప్రాదాన్యత,ఎవరైతే రాజకీయ ఒత్తిడులు తెస్తారో వారిని దానికి వ్యతిరేకంగా బదిలీలు చేస్తున్నారని,ఆయా మండల కార్యాలయాల్లో అసంతృప్తి కూడా ఉంది.పని చేసే వారిని బదిలీ చేస్తూ పనిచేయని అధికారులను మండలాలకు పంపుతున్నారని రాజకీయ పార్టీ నాయకులు కూడా ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.బదిలీల విషయంలో అధికార పార్టీ నాయకుల మాటలను పెడచెవిన పెట్టారని కొందరు నేతలు అంటున్నారు.ఇంచార్జ్ మంత్రికి ఫిర్యాదు చేస్తున్నట్టు తెలుస్తుంది.జిల్లాలో సాధారణ బదిలీలు చేపట్టినప్పటికి అధికారులు పనిచేసేందుకు సుముఖంగా లేక అసంతృప్తితో ఉన్నారని తెలుస్తుంది.

**ఆరోపణలు వచ్చిన అధికారుల బదిలీ ఎక్కడ..?!**

అవినీతి ఆరోపణలు పై ఫిర్యాదులు వచ్చిన అధికారులను బదిలీ చేయకపోవడం పట్ల కూడా అధికారులు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు.ఐసిడిఎస్,వ్యవసాయ శాఖ,విద్య శాఖ,గిరిజన శాఖలో అవినీతి ఆరోపణలు వచ్చిన అధికారులపై బదిలీ వేటు వేయకపోవడం పట్ల ఆయా శాఖల అధికారులు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు.

# ఒకే దేశం ఒకే ఎన్నికతో దేశాభివృద్ధి...

**ప్రజాపక్షం/బైంసా :**ఒకే దేశం ఓకే ఎన్నిక ఎన్నికతో ప్రజలపై ఆర్థిక భారం పడకంపడా దేశ అభివృద్ధి సాధ్యమవుతుందని ప్రోగ్రాం అధికార ప్రతినిధి పైడిపల్లి గంగాధర్,ఒకే దేశం ఓకే ఎన్నిక ప్రోగ్రాం జిల్లా కో కన్వీనర్ చిన్నారెడ్డి అన్నారు.సోమవారం బైంసా పట్టణంలోని ఎస్ ఎస్ జిన్నింగ్ ఫ్యాక్టరీలో బిజెపి మండల నాయకులతో కలిసి వర్క్ షాప్‌ను నిర్వహించిన సందర్భంగా వారు మాట్లాడురు.దేశవ్యాప్తంగా పళ్ళు దఫాలుగా ఎన్నికలు రావడంతో ఎలక్షన్ కోడ్ పేరుతో ప్రజాసేవకు ఆటంకం కలుగుతుందన్నారు.ఈ కార్యక్రమంపై ప్రజలకు అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందన్నారు.ప్రతి గ్రామంలో నలుగురు గుమి గూడిన చోట రచ్చబండలు నిర్వహించి ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు.సుస్థిరపాలన అందించాలంటే ఒకే దేశం ఒకే ఎన్నికతోనే సాధ్యమన్నారు.ఈ సందర్భంగా కార్యక్రమం మండల కన్వీనర్ గా ఎన్నికైన సాయినాథ్,పట్టణ కన్వీనర్ గా ఎన్నికైనా దిలీప్‌ను శాలువాతో సత్కరించారు.ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నారాయణరెడ్డి,జిల్లా ఉపాధ్యక్షుడు తాలోడ్ శ్రీనివాస్,బైంసా పట్టణ బిజెపి అధ్యక్షుడు మలేష్,మండల అధ్యక్షురాలు సిరం సుష్మ రెడ్డి,మాజీ ఎంపీపీ అబ్దుల్ రజాక్,మాజీ కౌన్సిలర్ గౌతం పింగ్లే,నాయకులు భూమేష్,బండారి అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# ఆర్మూర్ నియోజకవర్గంలో ఎంజిఎన్ఆర్ఇజిఎస్ నిధుల వరద

**ప్రజాపక్షం / ఆర్మూర్ :** ఎంజిఎన్ఆర్ఇజిఎస్ పథకం కింద 3.48 కోట్లు నిధులను మంజూరు చేయించిన ఆర్మూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి పొద్దుటూరు వినయ్ కుమార్ రెడ్డి.

1. ఆలూరు మండలంలోని రామస్వామి క్యాంపు గ్రామానికి 5 లక్షలు, డీకంపల్లి గ్రామానికి 10 లక్షలు, గుత్ప తండాకి 5 లక్షలు, గుత్ప గ్రామానికి 20 లక్షలు, మచ్చర్ల గ్రామానికి 10 లక్షలు, మిర్దపల్లి గ్రామానికి 25 లక్షలు, రాంచంద్రపల్లి గ్రామానికి 15 లక్షలు, మొత్తం 90 లక్షలు మంజూరయ్యాయి.
2. ఆర్మూర్ మండలంలోని పల్లె హరిపూర్ గ్రామానికి 5 లక్షలు, కానాపూర్ గ్రామానికి 10 లక్షలు, మంథని గ్రామానికి 15 లక్షలు, పిప్రి గ్రామానికి 35 లక్షలు, రాంపూర్ గ్రామానికి 15 లక్షలు, మగ్గిడి గ్రామానికి 10 లక్షలు, సుర్బిర్యాల్ గ్రామానికి 15 లక్షలు, మొత్తం ఒక కోటి 5 లక్షలు మంజూరయ్యాయి.
3. డొంకేశ్వర్ మండలం గంగాసారం గ్రామానికి 5 లక్షలు, జిజి నడుకుడకి 5 లక్షలు, మారంపల్లి గ్రామానికి 10 లక్షలు, నికాల్పూర్ గ్రామానికి 5 లక్షలు, మొత్తం 25 లక్షలు మంజూరయ్యాయి.
4. నందిపేట్ మండలంలోని జోర్పూర్ గ్రామానికి 5 లక్షలు, లక్కంపల్లి గ్రామానికి 10 లక్షలు, వెల్మల్ గ్రామానికి 15 లక్షలు, సిద్దాపూర్ గ్రామానికి 5 లక్షలు, రైతు ఫాం గ్రామానికి 5 లక్షలు, మల్లారం గ్రామానికి 5 లక్షలు, షాపూర్ గ్రామానికి 10 లక్షలు, వన్నెల్ కె. గ్రామానికి 15 లక్షలు, మాయాపూర్ గ్రామానికి 5 లక్షలు, మొత్తం 75 లక్షలు మంజూరయ్యాయి.
5. మాక్లూర్ మండలంలోని అమ్రాద్ తండా 10లక్షలు, అడవి మామిడిపల్లి గ్రామానికి 10 లక్షలు, దుర్గనగర్ తండా గ్రామానికి 5 లక్షలు, సింగంపల్లి తండాకి 5 లక్షలు, మాక్లూర్ గ్రామానికి 8 లక్షలు, మెట్పల్లి గ్రామానికి 5 లక్షలు, కిసాన్ నగర్ తండాకి 5 లక్షలు, మెట్టు గ్రామానికి 5 లక్షలు, మొత్తం 53 లక్షలు మంజూరయ్యాయి. ప్రత్యేక చొరవతో నూతన గ్రామ పంచాయతీగా ఏర్పడ్డ పల్లె గ్రామానికి ఐదు లక్షల నిదులు మంజూరు చేయించిన వినయ్ కుమార్ రెడ్డికి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు సురకంటి చిన్నారెడ్డి లకు గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు.

# ఆరోగ్యం పట్ల తగు జాగ్రత్తలు పాటించాలి: సింగరేణి వైద్యాధికారి

**ప్రజాపక్షం / మందమర్రి :**ఓపెన్ కాస్ట్ గనుల్లో పని చేసే కార్మికులు వడదెబ్బకు గురికాకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని సింగరేణి వైద్యాధికారి డాక్టర్ లోకనాథ్ రెడ్డి సూచించారు. ఈ సందర్భంగా కార్మికులకు అవగాహన కల్పించేందుకు సదస్సు నిర్వహించారు. డాక్టర్ లోకనాథ్ రెడ్డి మాట్లాడుతూ కార్మికులు అధిక వేడిలో ఎక్కువసేపు పని చేయకుండా మధ్య మధ్యలో విశ్రాంతి తీసుకోవాలని సూచించారు. శరీరంలో నీటి శాతం తగ్గకుండా నీరు, నిమ్మరసం, పండ్ల రసాలు ఎక్కువగా తీసుకోవాలని తెలిపారు. అత్యవసర పరిస్థితుల్లో ఎండలో వెళ్లాల్సినప్పుడు తలకు టోపీ ధరించాలని, లేత రంగు కాటన్ దుస్తులు ఉపయోగించాలని సూచించారు.

వడదెబ్బ నివారణ కోసం మద్యపానం, వేపుడు పదార్థాలు, మాంసాహారం తగ్గించాలని, ముఖ్యంగా గుండె సంబంధిత వ్యాధులు, హైపర్ టెన్షన్ ఉన్న వారు ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కెకె ఓసిపి మేనేజర్ రామరాజు, ఎఐటియుసి అసిస్టెంట్ ఫిట్ కార్యదర్శి రాజేష్ కుమార్ యాదవ్, సంక్షేమ అధికారి సందీప్, ఇతర అధికారులు, కెకె ఓసిపి ఉద్యోగులు, కాంట్రాక్టు కార్మికులు పాల్గొన్నారు.

# అంగన్వాడీ కేంద్రాలకు మే నెలలో సెలవులు ప్రకటించాలి

**ప్రజాపక్షం/రాజన్నసిరిసిల్ల ప్రతినిధి :** అంగన్వాడీ కేంద్రాలకు ఎండల తీవ్రత పెరగడం చేత మే నెలలో పిల్లలు ఎండ తాపానికి తట్టుకోలేక ఇబ్బందులకు గురవుతారని మే నెలలో అంగన్వాడీ కేంద్రాలకు సెలవులు ప్రకటించాలని తెలంగాణ అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ అసోసియేషన్ రాజన్న సిరిసిల్ల జిల్లా శాఖ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టరేట్ కార్యాలయం ముందు ఆందోళన కార్యక్రమం చేపట్టి జిల్లా కలెక్టర్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ ఆందోళన కార్యక్రమంలో ఏఐటియూసిఅధ్యక్ష ప్రధాన కార్యదర్శులు అజ్జ వేణు, కదారి రాములు పాల్గొని మాట్లాడారు. అంగన్వాడీ కేంద్రాలకు మే నెలలో సెలవులు ప్రకటించి, లబ్దిదారులకు కరోనా సమయంలో ఇచ్చినట్లుగా టిహెచ్‌ఆర్ ఇవ్వడానికి అనుమతి ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షురాలు ఎదురుగట్ల మమత, ప్రధాన కార్యదర్శి కొండికొప్పుల పద్మ, ఉపాధ్యాక్షులు కల్వకుంట్ల పద్మ, కళ్లట్ల మంజుల, సుంకపాక వజ్రమ్మ, నేరేళ్ల జ్యోతి, ల్యాగల రమాదేవి, చొప్పరి అంజలి, అయేషా, జుట్టు సుజాత, మంచెకట్ల నర్మదా, కొమిరె మంజుల, ఓరుగంటి శ్యామల, ఆర్గనైజింగ్ కార్యదర్శి బైకవేని వాణి, తుంగతుర్తి పద్మ, లక్కిడి రజిని, కొర్రి సునిత తదితరులు పాల్గొన్నారు.

## రైతులపై పెట్టిన కేసులను ఎత్తివేయాలి : ఎమ్మెల్యే మహేశ్వర్ రెడ్డి



**ప్రజాపక్షం/నిర్మల్ టౌన్ :**ఇథనాల్ ఫ్యాక్టరీని నిలిపివేయాలని కోరు తూ గతంలో నిర్మల్ జిల్లా దిలావర్పూర్ మం డలం గుండంపల్లి,దిలావర్పూర్ రైతులు ఉద్యమాన్ని చేయగా వారిపై కేసులు పెట్టడం జరిగిందని,ఆ కేసులను ఎత్తివేయాలని నిర్మల్ ఎమ్మెల్యే మహేశ్వర్ రెడ్డి సోమవారం అసెంబ్లీలో రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు.వారు మాట్లాడుతూ ముఖ్యంగా మహిళలపై కేసులు పెట్టారని ఆ కేసులను వెంటనే ప్రభుత్వం ఉపసంహరించేలా చర్యలు తీసుకోవాలన్నారు.

## జై బాపు, జై భీమ్, జై సంవిధాన్

**ప్రజాపక్షం/మోర్తాడ్:**నిజామాబాద్ జిల్లా బాల్కొండ నియోజకవర్గంలోని మోర్తాడ్, కమ్మర్ పల్లి మండలాలకు సంబంధించి జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ అనే కార్యక్రమంలో భాగంగా మోర్తాడ్, కమ్మర్ పల్లి మండలాల్లో భాగంగా సోమవారం కమ్మర్‌పల్లిలో కాంగ్రెస్ పార్టీల ఆధ్వర్యంలో సన్నాహక కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. కార్యక్రమానికి బాల్కొండ నియోజకవర్గ పర్యవేక్షకుడిగా ఉన్న ఎంఎల్‌సి బల్మూరి వెంకట్, బాల్కొండ కాంగ్రెస్ పార్టీ ఇన్‌ఛార్జి ముత్యాల సునీల్ కుమార్,నిజామాబాద్ జిల్లా అధ్యక్షుడు మానాలా మోహన్ రెడ్డి కార్పొరేషన్ ఛైర్మన్ ఈరవత్రి అనిల్ లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నేతలు మాట్లాడుతూ.. గత పది సంవత్సరాలుగా బిజెపి ప్రభుత్వం రాజ్యాంగానికి తూట్లు పొడుస్తూ ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేస్తుందని, రాజ్యాంగ రచయిత అంబేద్కర్ పై స్వాతంత్ర ఉద్యమ రథ సారథి మహాత్మ గాంధీపై నీచంగా వాఖ్యలు చేస్తుందని ప్రజలు ఉమ్మడిగా మరో సత్యాగ్రహాన్ని చేయాలని రాహుల్ గాంధీ జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ కార్యక్రమాన్ని నిర్వహింఆలని పిలుపునివ్వడంతో తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ సూచనల మేరకు గ్రామాల్లో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజాస్వామ్య పరిరక్షణకు కృషి చేస్తుందని అన్నారు. కార్యక్రమంలో అన్ని మండలాలు కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## నందిపేట్‌లో వార సంత వేలం




**ప్రజాపక్షం/నందిపేట్ :**నందిపేట్ గ్రామ పంచాయతీ పరిధిలో సోమవారం కార్యాలయంలో వార సంత, రోజువారి సంత వేలం పాట నిర్వహించినట్టు ప్రత్యేకాధికారి, పంచాయతీ కార్యదర్శి తెలిపారు. వార సంత షేక్ సలీం 8.21 లక్షలకు, రోజువారి సంత గా ండ్ల సంతోష్ 1.15 లక్షలు వేలం పాడి దక్కించుకొన్నారని వారు తెలిపారు.

## బోథ్ బస్టాండ్‌ను సందర్శించిన నిర్మల్ డిపో మేనేజర్..

**ప్రజాపక్షం/బోథ్/నిర్మల్ :**నూతనంగా బాధ్యతలు చేపట్టిన నిర్మల్ డిపోమేనేజర్ కే.పండరి బోథ్ బస్టాండ్ ను సందర్శించారు.బస్టాండ్ ప్రవారి గోడ పనులు దగ్గరుండి తనికి చేశారు.మరుగు దొడ్లు పరిశుభ్రత బస్సుల సమయపాలన పరిశీలించారు.పలు డ్రైవర్లకు సూచనలు ఇచ్చారు.ప్రయాణికుల పట్ల మర్యాదగా ప్రవర్తించాలని ప్రతి స్టేజిలో బస్సులు ఆపుతూ ప్రయాణికులను బస్సులోకి ఎక్కించుకోవాలని ఆయన సూచించారు.వారితో పాటు అసిస్టెంట్ మేనేజర్ ఐ.రాజే శర్వ,ఓ.పి.ఆర్.ఎస్ ఇంచార్జ టి.వి.రమణ పాల్గొన్నారు.

## మండల వైద్యాధికారి వేణు మాధవ్‌కు ఉత్తమ ప్రశంసా పత్రం

**ప్రజాపక్షం/కోనరావుపేట:**ప్రపంచ క్షయ వ్యాధి నివారణ దినోత్సవం సందర్భంగా కోనరావుపేట మండల వైద్యాధికారి వేణు మాధవ్ మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఉత్తమ సేవలు అందించినందుకు గాను, జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా చేతుల మీదుగా జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రశంస పత్రం అందజేశారు. అదే విధంగా మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రపంచ క్షయ వ్యాధి నివారణ దినోత్సవం సందర్భంగా డాక్టర్ సురేష్ కుమార్ ఆధ్వర్యంలో అవగాహన సదస్సు ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమ్మంలో ఆరోగ్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## స్థానిక ఎన్నికల్లో బిఆర్ఎస్ గెలుపు ఖాయం

.. ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత



ప్రజాపక్షం/నిజాంసాగర్:రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ నుండి ఎన్నికల బరిలో నిలిచే వారు ఖచ్చితంగా గెలుస్తారని ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ధీమా వ్యక్తం చేశారు. బాన్సువాడలో ఇఫ్తార్ విందులో పాల్గొనేందుకు సోమవారం జాతీయ రహదారిపై వచ్చిన ఆమెను నిజాంసాగర్ మండలంలోని నర్సింగ్రావుపల్లి చౌరస్తా వద్ద బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు ఆమెకు ఘన స్వాగతం పలికారు. ఆమె మాట్లాడుతూబిఆర్ఎస్శ్రేణులు కలిసికట్టుగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ సిడిసి చైర్మెన్, నిజాంసాగర్ మండల భరాస పార్టీ సీనియర్ నాయకులు దుర్గారెడ్డి, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## చలివేంద్రాన్ని ప్రారంభించిన తహసీల్దార్

ప్రజాపక్షం/నేరడిగొండ :నేరడిగొండ తహసీల్దార్ కార్యాలయంలో నూతన చలివేంద్రాన్ని సోమవారం తహసీల్దార్ ఎంఎ కరీం,ఏర్పాటు చేయడం జరిగింది.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎండాకాలంలో ప్రభుత్వ కార్యాలయాలకు వచ్చే పోయే లబ్ధిదారులకు అభ్యర్థులకు ఆయా శాఖాల కార్యాలయాలు ఒకటే సముదాయంలో ఉండడం వల్ల ప్రజలకు త్రాగునీటి కొరత ఏర్పడకుండా చలివేంద్రాన్ని ఏర్పాటు చేయడం జరిగింది అన్నారు.ఈ కార్యక్రమంలో తహసీల్దార్ కార్యాలయ సిబ్బంది ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## దిలావర్పూర్ తహసీల్దార్ ఎజాజ్ అహ్మద్ ఖాన్..

ప్రజాపక్షం/దిలావర్పూర్:దిలావర్పూర్ మండల్ నూతన తహసీల్దార్గా ఎజాజ్ అహమ్మద్, ఖాన్ బదిలీపై వచ్చారు.సాధారణ బదిలీల్లో భాగంగా దిలావర్పూర్ తాసిల్దారుగా పని చేసిన స్వాతి నిర్మల్ కలెక్టరేట్ కార్యాలయానికి బదిలీ అయ్యారు.కాగాదిలావర్పూర్ కు బదిలీ అయిన ఎమ్మార్వో ఎజాజ్ అహ్మద్ ఖాన్ కుంటాల మండల్ తాసిల్దారుగా పినచేశారు.

## కుల బహిష్కరణ, ఆరుగురికి జైలు శిక్ష..

ప్రజాపక్షం/నేరడిగొండ :నేరడిగొండ మండలంలోని వడూర్ గ్రామానికి చెందిన 2019 కుల బహిష్కరణ కేసులో ఆదిలాబాద్ స్పెషల్ జే.ఎఫ్.సి.ఎం కోర్టు న్యాయమూర్తి దుర్గారాణి, ఆరుగురు నేరస్తులకు నెల రోజుల జైలు శిక్ష, తోపాటు రూ.500 చొప్పున జరిమానా విధిస్తూ సోమవారం తీర్పును వెలువరించారని ఎస్సై శ్రీకాంత్ తెలిపారు.ఈ కేసుకు సంబంధించి లైసెన్ అధికారి పండరి తెలిపిన వివరాల ప్రకారం నేరడిగొండ మండలం వడూర్ కు చెందిన తీగల ఎడన్న ను ఆస్తి వివాదంలో కుల పెద్దలు పంచాయతీ నిర్వహించి 2019లో కుల బహిష్కరణ చేశారు.ఈ మేరకు బాధితుడు ఫిర్యాదు చేయగా పోలీసులు కేసు నమోదు చేసి పక్కా ఆధారాలతో నిందితులకు శిక్ష పడేటట్టు చేయడం జరిగిందని సిఐ భీమేష్,ఎస్ఐ శ్రీకాంత్,భరత్ సుమన్ లు తెలిపారు.

## వడదెబ్బ నివారణకు జాగ్రత్తలు పాటించాలి: కలెక్టర్



ప్రజాపక్షం/ నస్పూర్ ;వేసవిలో అధిక ఉష్ణోగ్రత వల్ల వడదెబ్బకు గురికాకుండా ప్రజలు జాగ్రత్తలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ తెలిపారు. సోమవారం నస్పూర్లో జరిగిన జిల్లా టాస్క్ ఫోర్స్ సమావేశంలో వడదెబ్బ నివారణ చర్యలపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వడదెబ్బ లక్షణాలైన తీవ్రమైన ఉష్ణోగ్రత, తలనొప్పి, నాడి వేగంగా కొట్టుకోవడం, నాలుక ఎండిపోవడం, శరీరంలో నీటి శాతం తగ్గడం వంటి సమస్యలు ఉంటాయని తెలిపారు. ప్రజలు నీడ ప్రదేశాల్లో ఉండాలని, గొడుగు, తలపాగా ఉపయోగించాలని, తెల్లటి దుస్తులు ధరించాలని సూచించారు. ఉప్పు కలిపిన మజ్జిగ, నీరు తాగాలని, ఒఆర్ఎస్ సేవించాలని సూచించారు. ప్రజలకు అవగాహన కల్పించేందుకు ఆరోగ్య, ఆశా కార్యకర్తలు, ఐసిడిఎస్ సిబ్బంది, స్వచ్ఛంద సంస్థల సహకారంతో కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. జిల్లాలో 74,350 ఒఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉన్నట్లు తెలిపారు. ప్రతి మండలంలో ఎపిడమిక్ సెల్, త్రిసభ్య కమిటీ ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. రైల్వే స్టేషన్లు, బస్ స్టేషన్లు, ఉపాధిహామీ పని ప్రదేశాలు, ఇటుక బట్టీలు, సింగరేణి గనుల్లో ఒఆర్ఎస్ అందుబాటులో ఉంచినట్లు వివరించారు. మున్సిపల్ కార్యాలయాలు, షాపింగ్ మాల్స్, ప్రధాన కూడళ్ల వద్ద ఉష్ణోగ్రత సూచనలు ఏర్పాటు చేయాలని, త్రాగునీరు, విద్యుత్ సరఫరాలో అంతరాయం లేకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో ఆర్డిఒ శ్రీనివాస్రావు, జిల్లా వైద్యాధికారి డా. హరీష్ రాజ్, సంక్షేమాధికారి రౌఫ్ ఖాన్, పంచాయతీ అధికారి వెంకటేశ్వరరావు, ఎస్ఐ, తహశిల్దార్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## నకిలీ పత్తి విత్తనాల కేసులో నిందితుల అరెస్టు



ప్రజాపక్షం/ తాండూర్:తాండూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో నకిలీ పత్తి విత్తనాల అక్రమ రవాణాను గుర్తించి, 247 కేజీల విత్తనాలను స్వాధీనం చేసుకున్నట్లు మంచిర్యాల డిసిపి భాస్కర్ తెలిపారు. సోమవారం తాండూర్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా ఆదేశాలతో బెల్లంపల్లి ఎసిపి రవికుమార్, తాండూర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ కుమార స్వామి నేతృత్వంలో పోలీసులు తనిఖీలు నిర్వహించారని చెప్పారు. సమాచారం మేరకు అచ్చలాపూర్ లోని సన్యాసి మఠం వద్ద డిసిఎం వ్యాన్ నుండి కారులో నకిలీ పత్తి విత్తనాలను తరలిస్తున్నట్లు గుర్తించి, ఐదుగురు కొనుగోలుదారులు, ముగ్గురు డ్రైవర్లను అరెస్టు చేశామని, ప్రధాన నిందితులు మనోహర్ రెడ్డి, మల్లేష్ పరారీలో ఉన్నారని వెల్లడించారు. పోలీసులు 247 కేజీల నకిలీ పత్తి విత్తనాలు (550 పాకెట్లు) విలువ రూ.6,17,500, డిసిఎం వాహనం (టిజి19 టి 1362), టాటా కార్ (టిఎస్19 డి 0982) స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. నకిలీ విత్తనాల వినియోగం వల్ల భూమి సారవంతం తగ్గిపోతుందని, పంట దిగుబడి తగ్గే అవకాశం ఉందని, గ్లైఫోసేట్ నకిలీ విత్తనాల వల్ల రైతులకు చర్మ సంబంధిత వ్యాధులు వచ్చే ప్రమాదం ఉందని డిసిపి భాస్కర్ హెచ్చరించారు. నకిలీ విత్తనాల విక్రయం జరిగినట్లు సమాచారం అందించిన వారి వివరాలను గోప్యంగా ఉంచుతామని తెలిపారు. ఈ తనిఖీల్లో బెల్లంపల్లి ఎసిపి రవికుమార్, తాండూర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ కుమారస్వామి, తాండూర్ ఎస్ఐ కిరణ్ కుమార్, మాదారం ఎస్ఐ సౌజన్య, తాండూర్ వ్యవసాయ అధికారిని కె. సుష్మ, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## మాస్ కాపీయింగ్ లేకుండా పదవ తరగతి పరీక్షలు నిర్వహణ

ప్రజాపక్షం/నిర్మల్ రూరల్ :నిర్మల్ జిల్లాలోని పదవ తరగతి పరీక్షల నిర్వహణను పరిశీలించడానికి జిల్లా పరిశీలకుడిగా నియమించబడ్డ టి.శ్రీనివాస్ సోమవారం రోజు ఆంగ్ల భాష పరీక్షను బైంసా పట్టణంలోని ఆశ్రమ,ప్రభుత్వ,జిల్లా పరిషత్,సరస్వతి శిశుమందిర్,వాసవి,వేదం ఉన్నత పాఠశాలలలో ఏర్పాటు చేసిన పదవ తరగతి పరీక్ష కేంద్రాలను పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన సీ గదులన్నీ తిరిగి అక్కడ జరుగుతున్న పరీక్షల నిర్వహణకు పరిశీలించారు.ఈ కేంద్రంలో కేటాయించబడిన సిబ్బందికి ఎటువంటి కాపీయింగ్ జరుగకుండా పరీక్షలను నిర్వహించాలని సూచించారు.ఇన్విజిలేటర్ లు తప్పకుండా ఐడి కార్డ్స్ ధరించాలని,సెల్ఫోన్లు తీసుకురావద్దని,ఇతరులు ఎవరికి ప్రవేశం కల్పించవద్దని సూచించారు.అలాగే విషయం ఉన్న రోజు విషయం ఉపాధ్యాయులు ఎవరు కూడా విధుల్లో ఉండరాదని తెలియజేశారు.ఇన్విజిలేటర్ లు ఓఎంఆర్లను జాగ్రత్తగా చెక్ చేసుకొని,సరైన విద్యార్థులను గుర్తించి ఎవరి ఓఎంఆర్లు వారికి ఇవ్వాలని సూచించారు.పరీక్షల విధుల పట్ల జాగరూకతతో ఎంతో అప్రమత్తంగా ఉండాలని సూచించారు.ఈ కార్యక్రమంలో పరీక్ష కేంద్రాల ముఖ్య పర్యవేక్షకులు,శాఖాధికారులు,ఇన్విజిలేటర్లు పాల్గొన్నారు.

## అరెస్టుల ద్వారా ఉద్యమాన్ని ఆపలేరు...



ప్రజాపక్షం/వీర్నపల్లి:అరెస్టుల ద్వారా ఉద్యమాన్ని ఆపలేరు అని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మల్లారపు అరుణ్ కుమార్ అన్నారు. ఆశా వర్కర్స్ యూనియన్ సిఐటియు రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా హైదారాబాద్ నిర్వహించే కార్యక్రమానికి వెళ్లకుండా మండలంలోని ఆశా కార్యకర్తలను అరెస్టు చేయడాన్ని ఖండిస్తూ ఆశా కార్యకర్తలకు మద్దత్తు తెలియజేశారు. ఆశాలకు ఫిక్స్డ్ వేతనం 18000 ఇవ్వాలని, ఉద్యోగ భద్రత కల్పించి, పని వారాన్ని తగ్గించాలని అనే సమస్యలపై ప్రశ్నిస్తుంటే పోలీసులు అక్రమంగా అరెస్టు చేయడం సరైన పద్ధతి కాదు అని, గత ప్రభుత్వం లాగే ఈ ప్రభుత్వం కూడా కార్మికుల పట్ల నిరంకుశంగా వ్యవహరిస్తుందని అన్నారు. కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని, లేని పక్షంలో ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో ఆశా కార్యకర్తలు అనిత, స్వప్న, మంజుల, చంద్రకళ, సువర్ణ, సుజాత, లావణ్య, ప్రేమలత, సావిత్రి, నవత, సరిత, రజిత తదితరుల ఉన్నారు.

## దివ్యాంగుల సమస్యలు పరిష్కరించాలి



ప్రజాపక్షం/ ఆసిఫాబాద్ :కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లాలో దివ్యాంగులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని ఆ సంఘం నాయకులు జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే ను కోరారు. సోమవారం కలెక్టరేట్ లో వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా దివ్యాంగుల సంఘం జిల్లా అధ్యక్షుడు ఇస్లం బిన్ హసన్ మాట్లాడుతూ అలింకో సంస్థ ద్వారా నిర్ధారణ అయిన దివ్యాంగులకు సహాయక పరికరాలు పంపిణీ చేయాలని, ఆసిఫాబాద్ మున్సిపాలిటీలోని సామాజిక పెన్షన్ లబ్ధిదారులకు బ్యాంక్ ఖాతాల ద్వారా పెన్షన్లు పంపిణీ చేయాలని, ప్రభుత్వం అమలు చేయనున్న రాజీవ్ యువ వికాసం పథకంలో దివ్యాంగులకు తప్పనిసరిగా 5 శాతం రిజర్వేషన్ కల్పించాలని, జిల్లా ఆర్పిడి 2016 చట్టం కమిటీని వెంటనే ఏర్పాటు చేయాలని, ప్రతి మూడు నెలలకు ఒకసారి దివ్యాంగుల కన్సల్టెన్సీ సమావేశం నిర్వహించాలని కోరారు. వినతి పత్రం అందజేసిన వారిలో విహెచ్పిఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ముధోల్లో ముమ్మరంగా పారిశుధ్య పనులు..

పనులను పరిశీలించిన ఇఒ అన్వర్ అలీ..

ప్రజాపక్షం/ముధోల్ :మండల కేంద్రంలోని వివిధ వార్డుల్లో పారిశుధ్య పనులను ముమ్మరంగా చేపట్టారు.మురికి కాలువలను శుభ్రం చేసి ఎప్పటికప్పుడు తీసిన మట్టిని తొలగించే పనులు చేపడుతున్నారు.అదేవిధంగా చెత్తాచెదారాన్ని ఇంటింటా తిరుగుతూ సేకరించి వాహనంలో తరలిస్తున్నారు.ఈ సందర్భంగా ఈవో అన్వర్ అలీ మాట్లాడుతూ ప్రజలు తమ వంతు బాధ్యతగా గ్రామపంచాయతీ సిబ్బందికి సహకరించాలని కోరారు.చెత్తను మురుగు కాలువల్లో వేయకుండా చెత్త బండిలోనే వేయాలన్నారు.ప్రజల సహకారంతో పారిశుద్ధ్య పనులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయడానికి తమ వంతుగా కృషి చేస్తామన్నారు.ఇప్పటికే వార్డుల వారీగా మురుగు కాలువలను శుభ్రం చేసే పనులు చేపట్టడం జరిగిందని వెల్లడించారు.ప్రజలకు ఇబ్బందులు కలగకుండా గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో పారిశుద్ధ్య పనులు చేపట్టడం జరుగుతుందన్నారు.

## దేవత్ సురేష్ అకాల మరణం గ్రామస్తుల సహాయం..

ప్రజాపక్షం/లోకేశ్వరం :పంచగుడి గ్రామ సేవకుడు అనారోగ్య రీత్యా అకాల మరణం చెందడం వల్ల కుటుంబం భరోసా నిమ్మితం పంచగుడి గ్రామ వీడిసి తరుపున 6000 హెల్పింగ్ హాండ్స్ తరుపున 24,100 మొత్తం 30100 రూపాయలు డొనేషన్ చేయడం జరిగింది.గంగాధర్ యోగేశ్వర్ శంకర్ పాటిల్,గంగాధర్ ప్రతాప్ రెడ్డి భోజ పాటిల్,ఇంద్రకరణ్ గౌడ్ తదితరులు ఇవ్వడం జరిగింది.

## సిఎం సహాయనిధి చెక్కు అందజేత

ప్రజాపక్షం/కోనరావుపేట: రాజన్న సిరిసిల్ల జిల్లా కోనరావుపేట మండలం నిమ్మపల్లి గ్రామానికి చెందిన దాసరి ఎల్లవ్వకు వేములవాడ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, చొరవతో మంజూరైన 44వేల సియం సహాయనిధి చెక్కును కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు షేక్ ఫిరోజ్ పాషా, గ్రామంలోని నాయకులతో కలిసి అందజేశారు. ఈ సందర్భంగా ఫిరోజ్పాషా మాట్లాడుతూ అనారోగ్యంతో బారినపడి చికిత్స చేయించుకున్న ఎంతో లబ్ధిదారులకు సియం సహాయనిధి భరోసా ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు చేపూరి గంగాధర్, గ్రామ శాఖ అధ్యక్షుడు పెంతల శ్రీనివాస్, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు అజీం పాషా, బొప్పెట్టి నాగరాజు, వాల్యా నాయక్, నాయకులు సదానందం, మానుక సత్యం, కార్ల రాజేశం, ఇద్దగిరి నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## నూతన ఎమ్మార్వోను కలిసిన లైవ్ నాయకులు

ప్రజాపక్షం / కోనరావుపేట : రాజన్న సిరిసిల్ల జిల్లా కోనరావుపేట మండలం నూతన ఎమ్మార్వోగా బాధ్యతలు చేపట్టిన విజయలక్ష్మి ను లైవ్ రాష్ట్ర ఇంచార్జీ నరేష్ నాయక్ ఆధ్వర్యంలో ఎమ్మార్వో కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో కుమ్మరి దిలీప్ కుమార్, రాజు, బొల్లం శ్రీనివాస్, కమలాకర్, దుండి నరేష్, తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయ సిబ్బంది పనితీరు భేష్

**ప్రజాపక్షం /ఆర్మూర్ :**పట్టణ కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలోకి ప్రజలు ఏ పనికొరకు వెళ్లినా అక్కడ పనిచేసే సిబ్బంది ప్రజలను అతిథి లాగా ట్రీట్ చేస్తూ సాదరంగా ఆహ్వానిస్తు రాగానే కూర్చో బెట్టి తాగే మంచినీళ్లు , టీ ఇచ్చి మర్యాదలు చేస్తు వచ్చిన పని ఏంటి అని అడిగి వచ్చిన పనిని తొందరగా కంప్లీట్ చేస్తున్నారు. ప్రజల పట్ల ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయ సిబ్బంది మర్యాదలను చూసి అక్కడికి వెళ్ళిన ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. కార్యాలయంలోని సిబ్బంది ప్రతి ఒక్కరు వారి పనితీరు, అంకితభావంతో పనిచేస్తున్నారని ప్రజలు కితాబిస్తున్నారు. సిబ్బంది సహకారం మర్చిపోలేనిదని అక్కడికి వెళ్లిన కొందరు ప్రజలు అంటున్నారు. ముందున్న ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయానికి ఇప్పుడున్న ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయానికి చాలా తేడా ఉందని ప్రజలు అంటున్నారు. కానీ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయానికి సూచిక బోర్డు లేకపోవడం గమనార్హం.

## పారిశుద్ధ్య కార్మికులకు దుప్పట్లు పంపిణీ

**ప్రజాపక్షం /ఆసిఫాబాద్ :**జిల్లాకేంద్రంలో పనిచేస్తున్న పారిశుద్ధ్య కార్మికులకు బిజెపి సీనియర్ నాయకుడు, వన్ నేషన్ వన్ ఎలక్షన్ జిల్లా కన్వీనర్ అరిగెల నాగేశ్వరరావు సోమవారం దుప్పట్లు పంపిణీ చేశారు. తన నివాసంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో 64 మంది కార్మికులకు దుప్పట్లు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచడంలో కార్మికుల కృషి కీలకమని, వారు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు ప్రసాద్ గౌడ్, సత్యనారాయణ, మాటూరి జయరాజ్, కోట వెంకన్న , శ్రీకాంత్ పాల్గొన్నారు.

## డివిజనల్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్‌గా కె. శ్రీలత

**ప్రజాపక్షం/ఆర్మూర్:** ఆర్డివో కార్యాలయ డిఎఓగా కె. శ్రీలత ఇటీవలే బాధ్యతలు తీసుకున్నారు. ఇదివరకే విధులు నిర్వహించిన శ్రీకాంత్ పదవి విరమణ పొందడంతో ఆ స్థానం ఖాళీగా ఉండడంతో ఏర్గట్ల తహసీల్దార్‌గా విదులు నిర్వహిస్తున్న కె.శ్రీలతను సాధారణ బదిలీలో భాగంగా ఆర్మూర్ ఆర్డిఓ కార్యాలయానికి డివిజనల్ అడ్మినిస్ట్రేషన్ ఆఫీసరగా బదిలీపై వచ్చారు.

## పాఠశాల విద్యార్థులకు స్కూలు బ్యాగులు అందజేత

**ప్రజాపక్షం/నిజాంసాగర్:**జాంసాగర్ మండలంలోని మాగి గ్రామంలో మిలెస్టోన్ టెక్నాలజీస్, మార్పు ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు సోమవారం నాడు స్కూలు బ్యాగులు, సోలార్ బల్బులు, సోలార్ చార్జర్లు అందజేశారు. ఈ సందర్భంగా పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేసిన సమావేశంలో పిట్లం ఏఎంసీ చైర్మెన్ మనోజ్‌కుమార్, నాయకులు గుర్రపు శ్రీనివాస్‌పటేల్ చేతుల మీదుగా 78 మంది విద్యార్థులకు పాఠశాల బ్యాగులు, సోలార్ చార్జర్లు, బల్బులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు షమీనా, ప్రవల్లిక, శైలజ తదితరులు పాల్గొన్నారు.

# త్వరితగతిన ప్రజావాణి దరఖాస్తుల పరిష్కారం



**ప్రజాపక్షం /ఆసిఫాబాద్ :**ప్రజావాణి కార్యక్రమంలో అందిన దరఖాస్తులను సంబంధిత అధికారులు సమన్వయంతో త్వరితగతిన పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే తెలిపారు. సోమవారం జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ డేవిడ్, ఆసిఫాబాద్ రాజస్వ మండల అధికారి లోకేశ్వర్ రావుతో కలిసి అర్జిదారుల నుండి దరఖాస్తులను స్వీకరించారు.

కాగజ్ నగర్ మండలం వంజరి గ్రామానికి చెందిన డోంగ్రి లింగయ్య తన పట్టా భూమి మీదుగా రైల్వే లైన్ వెళ్లినందున భూసమీకరణ నష్టపరిహారం ఇప్పించాలని, చింతల మానేపల్లి మండలం రవీంద్ర నగర్‌కు చెందిన అజిత్ మేస్త్రి ఉపాధి హామీ పథకం కింద నిర్మించిన పశువుల పాకకు గానూ ఐదు నెలలుగా బిల్లులు రాలేదని మంజూరు చేయాలని కోరారు. కౌటాల మండలం బాదంపల్లి గ్రామానికి చెందిన కొండ్రగుర్ల రాజ్ కుమార్ దళిత బంధు పథకం కింద రైస్ మిల్లు నిర్మించుకున్నానని, విద్యుత్ సౌకర్యం కల్పించాలని, కెరమెరి మండలం కేస్లాగూడ గ్రామానికి చెందిన సిడాం గోదావరి ప్రధానమంత్రి విశ్వకర్మ పథకంలో గోల్డ్ స్మిత్‌గా శిక్షణ పూర్తి చేశానని, రుణ సౌకర్యం కల్పించాలని దరఖాస్తు అందజేశారు. ఆసిఫాబాద్ మున్సిపాలిటీ 9వ వార్డుకు చెందిన పలువురు మురుగు కాలువల సమస్యను పరిష్కరించాలని కోరారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణి కార్యక్రమంలో అందిన దరఖాస్తులను సంబంధిత శాఖల అధికారుల సమన్వయంతో పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు, దరఖాస్తుదారులు పాల్గొన్నారు.

# పదవ తరగతి పరీక్షా కేంద్రాలను తనిఖీ చేసిన విద్యాశాఖాధికారి

**ప్రజాపక్షం/నిర్మల్ రూరల్ :**లోకేశ్వరం మండలంలోని జెపిహెచ్ఎస్ లోకేశ్వరం ఉన్నత పాఠశాల,జూనియర్ కళాశాల లలో ఏర్పాటు చేసిన పదవ తరగతి పరీక్షా కేంద్రాలను జిల్లా విద్యాధికారి పి.రామారావు సందర్శించారు.సోమవారం రోజు తృతీయ భాష అయిన ఆంగ్ల భాష పరీక్ష నిర్వహించడం జరిగింది.అక్కడి సిఎస్,డిఓ లకు పలు సూచనలు చేశారు.కాపీయింగ్ జరుగకుండా అందరిని కట్టుణంగా తనిఖీ చేయాలన్నారు.పోలీస్ స్టేషన్ నుండి సరియైన సెట్ ప్రశ్నాపత్రాలను తీసుకోవాలని,అదేవిధంగా జాగ్రత్తగా జవాబు పత్రాలను పోస్ట్ ఆఫీస్ లో సరియైన విధంగా పోస్ట్ చేయాలని సూచించారు.ప్రశాంతంగా పరీక్షల నిర్వహణ పట్ల సంతృప్తిని వ్యక్తం చేశారు.ఈ రోజు జిల్లా వ్యాప్తంగా నిర్వహించిన ఆంగ్ల భాష పరీక్షలో రెగులర్ విద్యార్థులు 9100 కు గాను 9089 మంది హాజర య్యారని,11 మంది గైర్హాజరు అయ్యారని,ప్రైవేట్ గా రాసిన ఇద్దరిలో ఒకరు హాజరు కాగా,ఒకరు గైర్హాజరు అయ్యారని ఆయన తెలిపారు.ఇందులో విద్యాశాఖ సమన్వయ కర్త లింబాద్రి,ముఖ్య పర్యవేక్షకులు,శాఖాధికారి పాల్గొన్నారు.

# మెదక్ జిల్లాలో 99.78 శాతం విద్యార్థులు హాజరు

**ప్రజాపక్షం/మెదక్ ప్రతినిధి :** మెదక్ జిల్లాలో పదవ తరగతి పరీక్షలు నిర్వహిస్తున్న సందర్భంగా సోమవారం ఇంగ్లీషు పరీక్షకు జిల్లా వ్యాప్తంగా 99.78 శాతం మంది విద్యార్థులు హాజరయ్యారు. మెదక్ జిల్లాలోని 68 పరీక్షా కేంద్రాలలో పరీక్ష ప్రశాంతంగా నిర్వహించినట్లు జిల్లా విద్యాశాఖ అధికారి రాధా కిషన్ తెలియజేశారు. 10380 విద్యార్థులకు 10357 మంది విద్యార్థులు హాజరైనట్లు తెలిపారు.23 గురు విద్యార్థులు గైర్హాజరైనట్లు తెలిపారు. జిల్లా విద్యాశాఖ అధికారి రాధా కిషన్ రామాయంపేట, నిజాంపేట్, నార్సింగి, చేగుంట మండలాల పరీక్షా కేంద్రాలను పరిశీలించారు. ఫ్లైయింగ్ స్క్వాడ్ బృందాలు జిల్లాలోని పాపన్నపేట, కౌడిపల్లి, శివంపేట, పరీక్షా కేంద్రాలను తనిఖీ చేశారు. పరీక్షా కేంద్రాలలో వైద్యం, విద్యుత్తు, రవాణా



సౌకర్యము, పోలీసు బందోబస్తు తదితర మౌలిక వసతులు ఏర్పాటు చేసినట్లు జిల్లా విద్యాశాఖ అధికారి తెలిపారు.

# పైలేట్ ప్రజావాణి విచారణలో పలు సమస్యలు పరిష్కారం

**ప్రజాపక్షం/నిజాంపేట్:** పైలేట్ ప్రజావాణి బహిరంగ విచారణలో పలు సమస్యలు పరిష్కార మయ్యాయి.ఆదిలాబాద్ జిల్లాలో జరుగుతున్న పైలెట్ ప్రజావాణిలో భాగంగా సోమవారం తాంసీ మండల ప్రజాపరిషత్తు సమావేశం హల్ లో పైలెట్ ప్రజావాణి బహిరంగ విచారణ జరిగింది. మండలంలో64 మంది తమ సమస్యల పై ప్రజావాణి సమాచార సహాయ కేంద్రం లో దరఖాస్తు లు చెసుకొగ విచారణకు 23 మంది హజరై తమ సమస్యలని వినిపించారు. ఆరుగురి సమస్యలను బహిరంగ విచారణలో పరిష్కారం చేసినట్లు ప్రజావాణి ప్రిసైడింగ్ అధికారి, జిల్లా ప్రణాళిక అధికారి బి.వెంకటరమణ తెలిపారు. జాతీయ కుటుంబ ప్రయోజన పథకం కింద నలుగురు విచారణకు హాజరుకాగా పూర్తి స్థాయి ఆదాయ, కుటుంబ నిర్ధా




రణ ధృవీకరణ పత్రాలు సమర్పిస్తె పథకాన్ని మంజూరు చెస్తామని తహసీల్దార్ లక్ష్మి తెలిపారు. తమ తల్లి, తండ్రి మరణించారని తమను అదుకోవాలని పాలోడి గ్రామానికి చెందిన అక్షయ్ విన్నవించారు. ఇందుకు స్పందించిన తహసీల్దారు అన్ని ద్రవీకరణ పత్రాలు అందజేస్తే ఎన్ఎస్‌బిఎస్ పధకాన్ని మంజూరు చెస్తామన్నారు. కప్పర్ల గ్రామానికి చెందిన రైతు పిస రామ్ మాట్లాడుతూ, తన భార్య చనిపోయినందున పియం కిసాన్ తనకు మంజూరు చేయాలని కోరారు. తమ భర్త చనిపోయాడని రైతు భీమా మంజూరు చేయాలని కోరారు. తమ పొలాలలో విద్యుత్ వైర్లు కిందికి వంగి ప్రమాద కారకంగా మారాయని విద్యుత్ వైర్లు తొలగించాలని కోరగా ఎఇ స్పందిస్తూ ఎస్టిమెంట్లు వెసి తొలగిస్తామన్నారు. ఈ ప్రజా విచారణలో యంపిడిఒ గడ్డం మోహన్ రెడ్డి, డిటి గణేష్, పౌర సరఫరాల శాఖ అధికారులు పౌర సంస్థల ప్రతినిధులు పి.శంకర్, రమాకంత్, రాకేష్, షారుక్, పులి కల్పన, శ్వేత సిహెచ్.రాజేందర్, వేణు, బెంగుళూరు కు చెందిన సామాజిక కార్యకర్త లు అబిషేక్, వికాస్ తదితరులు పాల్గొన్నారు.

# నందిపేట్‌లో కొత్త సహకార సంఘం ఏర్పాటు కలేనా?



**ప్రజాపక్షం / నందిపేట్ :**నందిపేట్ మండల కేంద్రంలో కొత్త సహకార సంఘం ఏర్పాటుకు సహకరించాలని మండల బిజెపి, కాంగ్రెస్ నాయకులు ప్రజాప్రతినిధులను కలిసి విన్నవించినా అది కలగానే మిగిలిపోతుంది. ప్రభుత్వం ఉన్న సహకార సంఘాలను ఎక్కువ గ్రామాలు ఉన్న వాటిని విడగొట్టి కొత్త వాటిని ఏర్పాటు చేయాలని ఆలోచించింది. రైతులకు అందుబాటులో ఉండేలా పాతవాటిని వ్యవస్థీకరించి నాలుగైదు గ్రామాలకు ఒక్కటి ఉంటే అన్ని సమయాలలో రైతులకు మేలు జరుగుతుందని ఆలోచించి ప్రతిపాదనలను తీసుకుంది. కానీ ప్రభుత్వం ఇంత వరకు పట్టించుకున్న దాఖలాలు లేవు. కొత్త సహకార సంఘంలో ఆంధ్రనగర్, కౌల్‌పూర్, వెల్మల్, నందిపేట్, గ్రామ పంచాయతీ రైతులకు మేలు జరుగుతుంది. కావున ఈ సహకార సంఘం మంజూరు చేయించాలని కోరిన కలగానే మిగిలిపోనుందని రైతులు అంటున్నారు.

## బిసి సంక్షేమ సంఘం శాంతినగర్ గ్రామ కమిటీ ఎన్నిక...

**ప్రజాపక్షం/వీర్నపల్లి:**బిసిసంక్షేమ సంఘం శాంతినగర్ నూతన గ్రామ కమిటీని సోమవారం రోజున మండల అధ్యక్షులు పరమాల మల్లేశం ఆధ్వర్యంలో నియమించుకున్నారు. అధ్యక్షులుగా కమటం రవి, ఉపాధ్యాక్షులుగా కమటం భాస్కర్, సాయిని మల్లేశం, ప్రధాన కార్యదర్శిగా దాది రవి, కోశాధికారిగా మిల్కుల బాబు,కమిటీ సభ్యులుగా కమటం వేణు, ఆకుల రమేష్, మిల్కుల రాములు, కమటం హనుమన్లు, రసం తిరుపతి, గైశెట్టి అశోక్, కమటం మైపాల్, లక్ష్ము తిరుపతిని నియమించినట్లు తెలిపారు. కార్యక్రమంలో మండల బిసి నాయకులు పాల్గొన్నారు.

## గ్రంథాలయానికి కుర్చీలు అందజేసిన బిజెపి నాయకులు

**ప్రజాపక్షం / బాన్సువాడ :**బాన్సువాడ గ్రంథాలయానికి వచ్చే నిరుద్యోగులకు చదువుకునేందుకు వీలుగా లేకపోవడంతో సోమవారం బాన్సువాడ బిజెపి నియోజకవర్గ నాయకులు శ్రీనివాస్ గార్గే 30 కుర్చీలు, ప్యాడ్స్,స్థానిక నాయకులతో కలిసి అందజేశారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ గార్గే మాట్లాడుతూ గ్రంథాలయ భవనాన్ని పూర్తిచేసి నూతన గ్రంథాలయ భవనానికి శంకుస్థాపన చేసి సంవత్సరాలు గడుస్తున్నా తాత్కాలిక గ్రంథాలయంలో పాఠకులు, నిరుద్యోగులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నా స్థానిక ఎమ్మెల్యే నిర్లక్ష్యం వహించడం సరికాదని, నూతన గ్రంథాలయ నిర్మాణ పనులు చేపట్టాలని లేనిపక్షంలో బిజెపి ఆధ్వర్యంలో ఉద్యమం చేపడతామన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో ప్రచారానికి విచ్చేసిన నాయకులు శ్రీనివాస్ గార్గే ఇచ్చిన హామీ మేరకు కుర్చీలు అందజేసినందుకు నిరుద్యోగులు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు తుప్తి ప్రసాద్, నాయకులు అర్సపల్లి సాయిరెడ్డి, మోహన్ రెడ్డి, దాకయ్య, బీర్కూర్ మండల అధ్యక్షులు సాయికిరన్, రాజాసింగ్, లక్ష్మణ్, తదితరులు పాల్గొన్నారు.